ప్రజావీక్షణం దినపత్రిక
విలేకర్లు కావలెను
అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో
ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ
ప్రజల పక్షాన నిలబడాలని అనుకుంటున్నారా.?
బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా.?
అయితే రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా
జిల్లాలు, మండలాల వారీగా నిబద్ధతతో
పని చేసే విలేకరులు కావలెను
PJV ప్రజా వీక్షణం టీవి
9866330400


# ప్రజావీక్షణం

దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

www.prajaveekshanam.in | సంపుటి:16 | సంచిక :215 | 29 సోమవారం, జూన్ 2026 | పేజీలు : 12 | వెల:రూ.2/-

Published from : Vijayawada, Krishna, Guntur, Kakinada, Vishakhapatnam, Vijayanagaram, Prakasham, Kadapa, Kurnool, Tirupathi, Anantapur, East Godavari, West Godavari


PJV ప్రజా వీక్షణం టీవి
Subscribe

# 'గార్డియన్ ఆఫ్ ది బ్లూ హొరైజన్'..

## మోదీకి అత్యున్నత పురస్కారం ప్రదానం చేసిన సీషెల్స్



- ప్రధాని మోదీకి సీషెల్స్ అత్యున్నత పురస్కారం
- 'గార్డియన్ ఆఫ్ ది బ్లూ హొరైజన్' అవార్డుతో సత్కారం- పర్యావరణ పరిరక్షణ, సుస్థిర అభివృద్ధికి గుర్తింపుగా ఈ గౌరవం - సెషెల్స్‌కు 'మేడ్ ఇన్ ఇండియా' గస్తీ నౌక, వాహనాలు అందజేత
- మూడు రోజుల పర్యటన నిమిత్తం సీషెల్స్‌లో ప్రధాని

(ప్రజా వీక్షణం)

ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మరో అరుదైన అంతర్జాతీయ గౌరవం లభించింది. పర్యావరణ పరిరక్షణ, సుస్థిర అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషికి గుర్తింపుగా సీషెల్స్ ప్రభుత్వం తమ దేశ అత్యున్నత పురస్కారమైన 'గార్డియన్ ఆఫ్ ది బ్లూ హొరైజన్'ను ప్రదానం చేసింది. హరిత భవిష్యత్తు కోసం ప్రధాని మోదీ దార్శనికతను ఈ అవార్డు గుర్తించింది.ప్రస్తుతం ప్రధాని మోదీ మూడు రోజుల పర్యటన నిమిత్తం సీషెల్స్‌లో ఉన్నారు. ఆ దేశ జాతీయ దినోత్సవ స్వర్ణోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పర్యటనలో భాగంగా ఆయన సీషెల్స్ అధ్యక్షుడు పాట్రిక్ హెర్మినితో సమావేశమయ్యారు.అంతకుముందు, ప్రధానికి స్టేట్ హౌస్‌లో గౌరవ వందనం లభించింది.ఈ సందర్భంగా, 'మేడ్ ఇన్ ఇండియా' ఫాస్ట్ ప్యాట్రోల్ వెసెల్ (ఫీూఎ) పీఎస్ లెస్ప్వార్‌తో పాటు ఆరు అంబులెన్స్‌లు, 10 యుటిలిటీ వాహనాలు, ఐదు లేజర్ రేడియల్ బోట్లను సీషెల్స్‌కు ప్రధాని మోదీ అందజేశారు.

మిగతా 2 లో

# పరిస్థితులు మారాయి..

## - ఇప్పుడు సంతానం భారం కాదు.. సంపద: సీఎం చంద్రబాబు

- జాతీయ ఇమ్యునైజేషన్ డేలో భాగంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం- ఉమ్మడి కుటుంబ వ్యవస్థ పునరుద్ధరణ కావాలని ఆకాంక్షించిన చంద్రబాబు- సంతానాన్ని భారంగా కాకుండా సంపదగా చూడాలన్న ముఖ్యమంత్రి- రాష్ట్రవ్యాప్తంగా 49.20 లక్షల మంది చిన్నారులకు పోలియో చుక్కల లక్ష్యం

(ప్రజా వీక్షణం)

రాష్ట్రంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ మళ్లీ తిరిగి రావాలని, పిల్లల పెంపకం కేవలం తల్లి బాధ్యత మాత్రమే కాదని, తండ్రులు కూడా ఆ బాధ్యతను పంచుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. సంతానాన్ని భారంగా చూసే ధోరణి పోయి, వారిని సంపదగా భావించే పరిస్థితి రావాలని ఆయన ఆకాంక్షించారు.

మిగతా 2 లో



# ముందు మీ చరిత్రేంటో చూసుకోండి...

## - అఖిలేశ్ యాదవ్ కు సీఎం యోగి ఆదిత్యనాథ్ కౌంటర్



- అయోధ్యను అద్వితీయ పవిత్ర నగరంగా తీర్చిదిద్దుతామన్న అఖిలేశ్ యాదవ్
- తీవ్రంగా స్పందించిన యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్
- రామభక్తులపై కాల్పులు జరిపిన చరిత్ర మీదేనంటూ గత ఎస్పీ ప్రభుత్వంపై విమర్శలు
- శ్మశానాల గోడలకు బదులు ఆలయాలకు నిధులు కేటాయిస్తున్నామని వ్యాఖ్య
- అయోధ్యతో పాటు మధుర, శ్రీకృష్ణ జన్మభూమిపైనా మాట్లాడాలని సవాల్

(ప్రజా వీక్షణం)

సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధినేత అఖిలేశ్ యాదవ్ అయోధ్యపై చేసిన వ్యాఖ్యలపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రామభక్తులపై కాల్పులు జరిపిన చరిత్ర ఉన్న ఎస్పీ, అయోధ్యను పవిత్ర నగరంగా ఎలా తీర్చిదిద్దుతుందని ఆయన ప్రశ్నించారు. హిందూ మత సంప్రదాయాలను వ్యతిరేకించడమే ఎస్పీ నైజమని, ఆ పార్టీకి ఆలయ నగరి అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదని యోగి ఆరోపించారు.

మిగతా 2 లో

# ఆ సినిమా టైటిల్ కు అర్థం ఏమిటో

## పవన్ కల్యాణ్ ను అడగండి: కవిత



- 'ఇడుపు కాయితం' టైటిల్‌పై రాజుకున్న వివాదం
- అర్థం తెలియాలంటే పవన్‌ను అడగాలన్న కవిత
- తెలంగాణ యాసను రేవంత్ రెడ్డి కాపాడటం లేదని విమర్శ
- ఉప్పల్‌లో జూలై 2న భూపోరాటానికి పిలుపు
- తెలంగాణ అస్తిత్వంపై దాడి జరుగుతోందని ఆవేదన

(ప్రజా వీక్షణం)

టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత మరోసారి తనదైన శైలిలో సంచలన వ్యాఖ్యలు చేశారు. 'ఇడుపు కాయితం' అనే సినిమా టైటిల్‌పై జరుగుతున్న ప్రచారాన్ని ప్రస్తావిస్తూ, ఆ పదానికి అసలైన అర్థం తెలియాలంటే ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను అడగాలని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఉప్పల్‌లో తన పార్టీ జెండాను ఆవిష్కరించిన సందర్భంగా ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.ప్రియదర్శి, నాగదుర్గ ప్రధాన పాత్రల్లో తెలంగాణ నేపథ్యంలో తెరకెక్కుతున్న 'ఇడుపు కాయితం' సినిమా టైటిల్‌పై సోషల్ మీడియాలో కొద్ది రోజులుగా తీవ్ర దుమారం రేగుతోంది.

మిగతా 2 లో

# భారత్ తొలి హైడ్రోజన్ రైలులో హైదరాబాదీ మార్క్

## - దీని ప్రత్యేకతలు తెలిస్తే ఆశ్చర్యపోతారు!

- జింద్-సోనిపట్ మార్గంలో భారత్ తొలి హైడ్రోజన్ రైలు విజయవంతమైన పరీక్షలు
- పరీక్షల్లో గంటకు 120 కిలోమీటర్ల గరిష్ఠ వేగాన్ని అందుకున్న రైలు

(ప్రజా వీక్షణం)




ఒక్కసారి ఇంధనం నింపితే సుమారు 250 కిలోమీటర్ల ప్రయాణ సామర్థ్యం భారత రైల్వే చరిత్రలో ఒక నూతన అధ్యాయం మొదలైంది. దేశంలోనే తొలిసారిగా రూపొందించిన గ్రీన్ హైడ్రోజన్ రైలు పరీక్షల దశను విజయవంతంగా పూర్తి చేసుకుంటోంది.

మిగతా 2 లో

# దేశంలో దోబూచులాడుతున్న నైరుతి రుతుపవనాలు

- స్తంభించిన నైరుతి రుతుపవనాలు.. దేశంలో వర్షాభావ పరిస్థితులు
- జూన్ 28 నాటికి దేశవ్యాప్తంగా 45 శాతం వర్షపాత లోటు నమోదు

02



# సౌదీలో ఘోర ప్రమాదం..

## - హెలికాప్టర్ కుప్పకూలి 14 మంది దుర్మరణం

- సౌదీ అరేబియాలో కుప్పకూలిన అరామ్కో హెలికాప్టర్
- ప్రమాదంలో 14 మంది సౌదీ పౌరులు మృతి
- ప్రమాద కారణాలపై సౌదీ ప్రభుత్వం దర్యాప్తునకు ఆదేశం
- మృతుల కుటుంబాలకు ఇంధన మంత్రిత్వ శాఖ సంతాపం



(ప్రజా వీక్షణం)

సౌదీ అరేబియాలో ఘోర హెలికాప్టర్ ప్రమాదం జరిగింది. ప్రభుత్వ రంగ దిగ్గజ చమురు సంస్థ సౌదీ అరామ్కోకు చెందిన హెలికాప్టర్ కుప్పకూలడంతో అందులో ప్రయాణిస్తున్న 14 మంది అక్కడికక్కడే మృతి చెందారు.

మిగతా 2 లో



# మళ్లీ భగ్గుమన్న పశ్చిమాసియా..

## - అమెరికా దాడులకు ప్రతీకారంగా బహ్రెయిన్, కువైట్ లను టార్గెట్ చేసిన ఇరాన్

(ప్రజా వీక్షణం)

పశ్చిమాసియాలో మరోసారి ఉద్రిక్తతలు భగ్గుమన్నాయి. కువైట్, బహ్రెయిన్‌లలో ఉన్న అమెరికా సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ బాలిస్టిక్ క్షిపణులు, డ్రోన్లతో దాడులు చేసింది. కువైట్‌లోని అలీ అల్ సేలం ఎయిర్‌బేస్, బహ్రెయిన్‌లోని పోర్ట్ సల్మాన్‌లో ఉన్న అమెరికా ఫిఫ్త్ ఫ్లీట్‌పై ఈ దాడులు జరిగినట్లు ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (X=+జ) ధృవీకరించింది. ఒక రోజు క్రితం అమెరికా తమ భూభాగంలోని ఐదు ప్రాంతాలపై దాడులు జరిపిందని, దానికి ప్రతీకారంగానే ఈ చర్యలు తీసుకున్నామని ఇరాన్ స్పష్టం చేసింది.హోర్ముజ్ జలసంధి సమీపంలో చమురు ట్యాంకర్‌పై ఇరాన్ డ్రోన్ దాడికి పాల్పడటంతో అమెరికా ప్రతీకార చర్యలు ప్రారంభించింది.

మిగతా 2 లో

ప్రజావీక్షణం దినపత్రిక

# పరిస్థితులు మారాయి.. ఇప్పుడు సంతానం భారం కాదు.. సంపద: సీఎం చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

జాతీయ ఇమ్యునైజేషన్ డే సందర్భంగా ఆదివారం అమరావతిలోని తన క్యాంపు కార్యాలయంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేశారు.అనంతరం ముఖ్యమంత్రి చిన్నారుల తల్లిదండ్రులతో ఆప్యాయంగా ముచ్చటించారు. పిల్లలను ఎత్తుకుని ఆడించారు. వారి ఆరోగ్య వివరాలు, వ్యాక్సినేషన్ షెడ్యూల్ గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న అన్ని రకాల టీకాలను నిర్ణీత సమయంలో తప్పనిసరిగా వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పల్స్ పోలియో కార్యక్రమం అమలుకు చేసిన ఏర్పాట్లను కుటుంబ సంక్షేమ శాఖ అధికారులు సీఎంకు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా మూడు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో 5 ఏళ్లలోపు వయసున్న సుమారు 49.20 లక్షల మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన తల్లిదండ్రులతో చంద్రబాబు ప్రత్యేకంగా మాట్లాడారు. ఉద్యోగాలు చేసే మహిళలు పిల్లల పెంపకాన్ని ఎలా సమన్వయం చేసుకుంటున్నారని అడిగారు. "పిల్లల్ని కని, పెంచడం, వారి ఆలనా పాలనా చూడటం ఒక్క తల్లికి మాత్రమే పరిమితం చేయకూడదు. ఇంట్లో భర్త, ఇతర మగవాళ్లు కూడా పిల్లల పెంపకంలో బాధ్యత తీసుకోవాలి" అని ఆయన స్పష్టం చేశారు.గతంలో ఉమ్మడి కుటుంబాలు ఉండటం వల్ల పిల్లల పెంపకంలో అందరూ భాగస్వాములయ్యేవారని గుర్తుచేశారు. పిల్లలను విలువలతో పెంచడంలో నానమ్మ, తాతయ్యలు కీలక పాత్ర పోషించేవారని అన్నారు."ఉమ్మడి కుటుంబ వ్యవస్థ చాలా బలమైనది. అలాంటి వ్యవస్థ మళ్లీ రావాలి. సంతానాన్ని ఒక సమస్యగా, భారంగా చూసే విధానం పోవాలి. ఇప్పుడు పరిస్థితులు మారాయి. సంతానం అంటే సంపద అనే పరిస్థితి వస్తోంది. అందుకే ఇద్దరు, అంతకంటే ఎక్కువ మంది పిల్లలు ఉండేలా ప్రభుత్వ పరంగా కూడా ప్రోత్సహిస్తున్నాం" అని చంద్రబాబు వివరించారు. ఈ విషయంలో తల్లిదండ్రులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ కేవీఎన్ చక్రధర్ బాబు, ఇతర ఉన్నతాధికారులు, జాతీయ ఆరోగ్య మిషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# సౌదీలో ఘోర ప్రమాదం.. హెలికాప్టర్ కుప్పకూలి 14 మంది దుర్మరణం

మొదటిపేజీ తరువాయి

మృతులంతా సౌదీ జాతీయులేనని సౌదీ ప్రభుత్వ వార్తా సంస్థ వెల్లడించింది.సౌదీ తూర్పు తీరంలోని రస్ తనూరా ప్రాంతంలో ఆదివారం ఉదయం 6 గంటల సమయంలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ఈ విషయాన్ని ఇంధన మంత్రిత్వ శాఖ అధికారి ఒకరు ధ్రువీకరించినట్లు సౌదీ ప్రెస్ ఏజెన్సీ తన కథనంలో పేర్కొంది. ప్రమాదంపై సౌదీ ప్రభుత్వం ఉన్నత స్థాయి దర్యాప్తునకు ఆదేశించింది. అయితే, ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. ఈ ఘటనపై సౌదీ అరామ్కో సంస్థ ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు.రస్ తనూరా ప్రాంతం సౌదీ ఇంధన రంగానికి అత్యంత కీలకం. ప్రపంచంలోనే అతిపెద్ద చమురు ఎగుమతి టెర్మినల్స్‌లో ఒకటి ఇక్కడే ఉంది. ప్రాంతీయ ఉద్రిక్తతల కారణంగా దాదాపు నాలుగు నెలల పాటు నిలిచిపోయిన కార్యకలాపాలు శుక్రవారమే ఇక్కడ తిరిగి ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో తాజా ప్రమాదం జరగడం గమనార్హం. మృతుల కుటుంబాలకు ఇంధన మంత్రిత్వ శాఖ ప్రగాఢ సంతాపం తెలియజేసింది. దర్యాప్తు పూర్తయితే ప్రమాదానికి సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

# ఆ సినిమా టైటిల్ కు అర్థం ఏమిటో పవన్ కల్యాణ్ ను అడగండి: కవిత

మొదటిపేజీ తరువాయి

ముఖ్యంగా కొందరు ఆంధ్ర నెటిజన్లు తెలంగాణ యాసను, ఈ పదాన్ని కించపరిచేలా ట్రోల్ చేస్తుండటం వివాదానికి దారితీసింది. ఈ నేపథ్యంలో కవిత స్పందిస్తూ, తెలంగాణ భాష, అస్తిత్వంపై దాడి జరుగుతున్నా కాంగ్రెస్, బీజేపీ, చివరికి సొంత పార్టీ బీఆర్ఎస్ కూడా మౌనంగా ఉండటాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. "రాష్ట్రంలో మరోసారి ఉద్యమకాలం నాటి పరిస్థితులు కనిపిస్తున్నాయి. అప్పుడు మనల్ని, మన భాషను ఎలా అయితే అవాకులు చెవాకులు పేలారో, ఇప్పుడు మళ్లీ అదే తరహా ప్రయత్నాలు జరుగుతున్నాయి. మనమందరం ఈ విషయాన్ని గమనించుకోవాలి.నిన్నగాక మొన్న 'ఇడుపు కాయితం' అనే పేరుతో ఒక సినిమా వచ్చింది. ఈ పేరు అర్థం కావడం లేదంటూ కొందరు దానిపై ట్రోలింగ్ చేస్తున్నారు. తెలంగాణ యాసను అవమానించడమే దీని వెనుక ఉన్న ఉద్దేశం. నేను ఒకటే సూటిగా అడుగుతున్నా... 'ఇడుపు కాయితం' అంటే అర్థం తెలియకపోతే, వెళ్లి సినిమా నటుడు పవన్ కళ్యాణ్‌ను అడగండి. ఆయనకు ఆ పదం అర్థం బాగా తెలుసు, కచ్చితంగా వివరిస్తారు.మా భాషను, యాసను అవహేళన చేసినందుకే తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాం. ఇంకోసారి ఇటువంటి వెకిలి ప్రయత్నాలు చేయకండి. ఒకరి భాషను ఒకరం, ఒకరి సంస్కృతిని ఒకరం గౌరవించుకుందాం. అందరం కలిసే ఉందాం. కానీ, తెలంగాణను అవమానిస్తాం, మా భాషను కించపరుస్తాం అంటే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు.ఈరోజు తెలంగాణ భాషను ఇంతగా కించపరుస్తున్నా కాంగ్రెస్ పార్టీ నోరు మెదపదు. ఎందుకంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి తెలంగాణ ఉద్యమంతో ఎలాంటి సంబంధం లేదు. ఇక బీజేపీ సంగతి సరేసరి. దేశంలోని సమస్యలు తప్ప, తెలంగాణ గురించి వారికి పట్టదు. బీఆర్ఎస్ పార్టీ కూడా మాట్లాడదు. ఎందుకంటే, అందులో ఓ గుంటనక్క ఉంది. ఆయన వ్యాపారాలన్నీ ఇప్పటికీ ఆంధ్ర ప్రాంతానికి చెందిన వారితోనే ముడిపడి ఉన్నాయి" అని ఆరోపించారు.

# 'గార్డియన్ ఆఫ్ ది బ్లూ హొరైజన్'.. మోదీకి అత్యున్నత పురస్కారం ప్రదానం చేసిన సీషెల్స్

మొదటిపేజీ తరువాయి

ఈ సహాయం సీషెల్స్ సముద్ర నిఘా సామర్థ్యాన్ని బలోపేతం చేస్తుందని విదేశాంగ శాఖ పేర్కొంది. అనంతరం ఇరు దేశాల నేతలు కలిసి సీషెల్స్ నేషనల్ బొటానికల్ గార్డెన్‌లో అరుదైన 'కోకో డి మెర్' మొక్కను నాటారు.కాగా, ప్రధాని మోదీకి అంతర్జాతీయ పురస్కారాలు రావడం ఇదే తొలిసారి కాదు. ఈ ఏడాది మే నెలలో ఆహార భద్రతకు చేసిన సేవలకు గాను ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ (ఫీఓ) అత్యున్నత పురస్కారం 'అగ్రికోలా మెడల్' అందుకున్నారు. గతంలో 2018లో సియోల్ శాంతి బహుమతి, ఐక్యరాజ్యసమితి 'ఛాంపియన్స్ ఆఫ్ ది ఎర్త్' అవార్డులు కూడా ఆయనను వరించాయి.

# ముందు మీ చరిత్రేంటో చూసుకోండి... అఖిలేశ్ యాదవ్ కు సీఎం యోగి ఆదిత్యనాథ్ కౌంటర్

మొదటిపేజీ తరువాయి

అయోధ్య విరాళాల్లో అవినీతిపై స్పందిస్తూ, తాము అధికారంలోకి వస్తే, ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తులు అసలైన ఆధ్యాత్మికతను అనుభవించేలా అయోధ్యను అద్వితీయమైన, సాటిలేని పవిత్ర నగరంగా అభివృద్ధి చేస్తామని అఖిలేశ్ యాదవ్ శనివారం 'ఎక్స్' వేదికగా ఒక ప్రకటన చేశారు. ఈ నేపథ్యంలో, హత్రాస్‌లో రూ.548 కోట్ల విలువైన 143 అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన అనంతరం యోగి మాట్లాడుతూ అఖిలేశ్ పై విమర్శలు గుప్పించారు. "నిన్న అఖిలేశ్ యాదవ్ ప్రకటన చూసి ఆశ్చర్యపోయాను. ఆయన ప్రభుత్వం వస్తే అయోధ్యను పవిత్ర నగరంగా చేస్తారట. మీరు ఏం పవిత్ర నగరం కడతారు? ముందు మీ చరిత్ర చూసుకోండి. రామభక్తులపై కాల్పులు జరిపించింది మీరే కదా?" అని యోగి నిలదీశారు.ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో, రామభక్తుల కృషి ఫలితంగా అయోధ్య నేడు తన పూర్వ వైభవాన్ని సంతరించుకుని 'త్రేతాయుగాన్ని' గుర్తుచేస్తోందని యోగి అన్నారు. ఈ అభివృద్ధిని చూసి ఇప్పుడు మీకు కూడా ఆశ కలుగుతోందని ఎద్దేవా చేశారు. గతంలో ఎస్పీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పోలీస్ స్టేషన్లు, జైళ్లలో కృష్ణాష్టమి వేడుకలను నిలిపివేసిందని, కన్వర్ యాత్రపై ఆంక్షలు విధించిందని యోగి ఆరోపించారు.తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పరిస్థితులు మారాయని యోగి తెలిపారు. "ఈ రోజు హత్రాస్‌లో 22కు పైగా ఆలయాలను సుందరీకరించామని మా ప్రతినిధులు చెబుతున్నారు. ఇది ఎస్పీ హయాంలో సాధ్యమయ్యేదా? అప్పుడు ఈ డబ్బు శ్మశాన వాటికల గోడల నిర్మాణానికి వెళ్లేది. మేము ఆ డబ్బును ఆలయాల అభివృద్ధి వైపు మళ్లించాం" అని ఆయన స్పష్టం చేశారు.అయోధ్యలో మార్పులను స్వయంగా చూసి తెలుసుకోవాలని, ఒక్కసారైనా రామ్‌లల్లాను దర్శించుకోవాలని ప్రతిపక్ష నేతలకు ఆయన సూచించారు. కేవలం అయోధ్యే కాకుండా, మధుర, బృందావనంపైనా అఖిలేశ్ తన వైఖరి స్పష్టం చేయాలని యోగి సవాల్ విసిరారు. "మీకు నిజంగా ఆధ్యాత్మికతపై నమ్మకం ఉంటే, మధుర, బృందావనం, శ్రీకృష్ణ జన్మభూమి గురించి బహిరంగంగా మాట్లాడండి. శ్రీకృష్ణుడి జన్మస్థలాన్ని కూడా గౌరవించాలి" అని అన్నారు.ముల్లాల, మౌల్వీల ముందు మోకరిల్లడం తప్ప సమాజ్‌వాదీ పార్టీకి మరో అభివృద్ధి ఎజెండా లేదని, అభివృద్ధిపై దుమ్ము చల్లే ప్రయత్నం చేయవద్దని యోగి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అయోధ్య, మధుర, కాశీ వంటి పుణ్యక్షేత్రాలలో యాత్రికుల సౌకర్యాలను మెరుగుపరచడానికి తమ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఆయన వివరించారు.

# దేశంలో దోబూచులాడుతున్న నైరుతి రుతుపవనాలు

మొదటిపేజీ తరువాయి

ఎల్‌నినో ప్రభావంతోనే రుతుపవనాలు బలహీనపడ్డాయని నిపుణుల అంచనా నైరుతి రుతుపవనాలు దేశంలోకి ప్రవేశించినప్పటికీ, పూర్తి స్థాయిలో వర్షపాతం నమోదు కావడంలేదు. కొన్నిరోజులు చురుగ్గా ఉంటే, మరికొన్ని రోజులు నిలిచిపోయే పరిస్థితి కనిపిస్తోంది. ప్రస్తుతం నైరుతి రుతుపవనాలు పూర్తిగా స్తంభించిపోయాయి. దీంతో దేశవ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. జూన్ 28 నాటికి దేశంలో 45 శాతం వర్షపాత లోటు నమోదైంది. ఇది ఖరీఫ్ సాగుపై తీవ్ర ఆందోళనకు కారణమవుతోంది. జలాశయాల్లో నీటి మట్టాలు పడిపోవడం, వేడి కారణంగా విద్యుత్ వినియోగం పెరగడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయి.జూన్ 4 నుంచి 28 వరకు దేశవ్యాప్తంగా సాధారణంగా 141.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, కేవలం 77.1 మిల్లీమీటర్ల వర్షం మాత్రమే కురిసింది. వారం క్రితం 40 శాతంగా ఉన్న లోటు ఇప్పుడు 45 శాతానికి చేరడం పరిస్థితి తీవ్రతను సూచిస్తోంది. ఉపగ్రహ చిత్రాల ప్రకారం, మధ్య, పశ్చిమ, వాయవ్య భారతదేశంలోని చాలా ప్రాంతాల్లో ఆకాశం మేఘరహితంగా ఉంది. కేవలం ఈశాన్య రాష్ట్రాలు, ద్వీపకల్పంలోని కొన్ని ప్రాంతాల్లో మాత్రమే వర్షాలు కురుస్తున్నాయి.ముఖ్యంగా గుజరాత్‌లో 86 శాతం, మహారాష్ట్రలో 60 శాతం వర్షపాత లోటుతో పరిస్థితి అత్యంత దయనీయంగా ఉంది. మధ్యప్రదేశ్ (42 శాతం), ఉత్తరప్రదేశ్ (59 శాతం), బీహార్ (52 శాతం), ఒడిశా (53 శాతం), కర్ణాటక (47 శాతం) రాష్ట్రాల్లోనూ తీవ్ర వర్షాభావం నెలకొంది. తెలుగు రాష్ట్రాల విషయానికొస్తే, తెలంగాణలో 32 శాతం లోటు నమోదు కాగా, ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి మెరుగ్గా ఉండి సాధారణ వర్షపాతం నమోదైనట్టు నివేదికలు చెబుతున్నాయి.వాతావరణ నిపుణుల ప్రకారం, ఇది 'బ్రేక్-లైక్ ఫేజ్' అని, తేమతో కూడిన గాలులు బంగాళాఖాతం, ఈశాన్య రాష్ట్రాలకే పరిమితమై దేశంలోని ఇతర ప్రాంతాలకు విస్తరించడం లేదని చెబుతున్నారు. ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో రుతుపవనాలు బలహీనంగా ఉంటాయని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) ముందుగానే అంచనా వేసింది. రాబోయే రోజుల్లో రుతుపవనాలు పుంజుకోవడం ఖరీఫ్ పంటలకు అత్యంత కీలకం. దేశంలోని మెజారిటీ ప్రాంతాలు రుతుపవనాల క్రియాశీలత కోసం ఆశగా ఎదురుచూస్తున్నాయి.

# భారత్ తొలి హైడ్రోజన్ రైలులో హైదరాబాదీ మార్క్.. దీని ప్రత్యేకతలు తెలిస్తే ఆశ్చర్యపోతారు!

మొదటిపేజీ తరువాయి

పర్యావరణ హితమైన రవాణా వ్యవస్థను నిర్మించాలనే లక్ష్యంలో భాగంగా భారత రైల్వే చేపట్టిన ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు తుది దశకు చేరుకుంటోంది. శనివారం నాడు ఈ రైలును ఢిల్లీ-జింద్ మార్గంలోని జింద్-సోనిపట్ సెక్షన్‌లో పరీక్షించారు. ఈ ట్రయల్స్‌లో రైలు గంటకు 120 కిలోమీటర్ల గరిష్ఠ వేగాన్ని అందుకోవడం విశేషం. అయితే, ప్రయాణికులతో సేవలందించే సమయంలో దీని వేగాన్ని గంటకు 75 కిలోమీటర్లకు పరిమితం చేయనున్నారు. ఇంజనీర్లు ఈ సందర్భంగా అత్యవసర బ్రేకింగ్, పట్టాలపై స్థిరత్వం, రైలు పనితీరును క్షుణ్ణంగా విశ్లేషించారు.

### హైడ్రోజన్ రైలు ప్రత్యేకతలు

ఈ రైలు తయారీలో అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించారు. పాత డీజిల్ ఎలక్ట్రిక్ మల్టిపుల్ యూనిట్ (ఐజువీఖ) రైలును హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్ పవర్ రైలుగా మార్చారు. హైదరాబాద్‌కు చెందిన మేధా సర్వో డ్రైవ్స్ సంస్థ, కెనడాకు చెందిన బ్యాలార్డ్ పవర్ సిస్టమ్స్ భాగస్వామ్యంతో దీన్ని ఆధునికీకరించింది. 10 కోచ్‌లు గల ఈ రైలులో రెండు పవర్ కార్లు ఉన్నాయి. ఒక్కోటి 1200 కిలోవాట్ల సామర్థ్యంతో, మొత్తం 2400 కిలోవాట్ల శక్తిని ఉత్పత్తి చేస్తుంది. బ్రాడ్ గేజ్‌పై నడిచే ప్రపంచంలోనే అత్యంత పొడవైన, అత్యంత శక్తివంతమైన హైడ్రోజన్ రైలు ఇదేనని నిపుణులు చెబుతున్నారు. రైలుకు రెండు చివర్లలో హైడ్రోజన్ నింపే కంపార్ట్‌మెంట్లు, అదనపు శక్తి కోసం బ్యాటరీలు ఉన్నాయి. బ్రేకులు వేసినప్పుడు ఉత్పత్తి అయ్యే శక్తిని తిరిగి వినియోగించుకునే రీజనరేటివ్ బ్రేకింగ్ వ్యవస్థ కూడా ఇందులో ఉంది.

### ఎలా పనిచేస్తుంది?

ఈ రైలు సున్నా కర్బన ఉద్గారాలతో నడుస్తుంది. రైలులోని ఫ్యూయల్ సెల్స్, అందులో నింపిన హైడ్రోజన్‌ను గాలిలోని ఆక్సిజన్‌తో కలపడం ద్వారా విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తాయి. ఈ ప్రక్రియలో కేవలం నీటి ఆవిరి, వేడి మాత్రమే వెలువడతాయి. కాలుష్య కారకాలు ఉండవు. ఈ విద్యుత్‌తో ట్రాక్షన్ మోటార్లు పనిచేసి రైలు ముందుకు కదులుతుంది. ఒక్కసారి హైడ్రోజన్ ఇంధనం నింపితే ఈ రైలు సుమారు 250 కిలోమీటర్ల వరకు ప్రయాణిస్తుంది. దీనికోసం జింద్‌లో ప్రత్యేకంగా ఒక రీఫ్యూయిలింగ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. ఈ ప్లాంట్ రోజుకు 430 కిలోల హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేయగలదు.భారత రైల్వే శాఖ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'హైడ్రోజన్ ఫర్ హెరిటేజ్' కార్యక్రమంలో భాగంగా ఈ రైలును అభివృద్ధి చేశారు. విద్యుదీకరణ సాధ్యం కాని మార్గాలు, పర్వత ప్రాంతాలు, నీలగిరి, డార్జిలింగ్ వంటి హెరిటేజ్ రూట్లలో ఇలాంటి రైళ్లను నడపాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పైలట్ ప్రాజెక్టులో ఒక్కో రైలుకు దాదాపు రూ.80 కోట్లు, మౌలిక సదుపాయాలకు రూ.70 కోట్లు ఖర్చవుతోంది. ఇప్పటికే జర్మనీ, చైనా, జపాన్ వంటి దేశాలు హైడ్రోజన్ రైళ్లను అభివృద్ధి చేయగా, ఇప్పుడు ఈ జాబితాలో భారత్ కూడా చేరింది. మే 2026లో రైల్వే బోర్డు ఆమోదం పొందిన ఈ రైలు, త్వరలోనే ప్రయాణికులకు అందుబాటులోకి రానుంది.

# మళ్లీ భగ్గుమన్న పశ్చిమాసియా.. అమెరికా దాడులకు ప్రతీకారంగా బహ్రెయిన్, కువైట్ లను టార్గెట్ చేసిన ఇరాన్

మొదటిపేజీ తరువాయి

ఈ దాడులు, ప్రతిదాడుల పరంపరతో ఇరు దేశాల మధ్య జూన్ 17న కుదిరిన 60 రోజుల కాల్పుల విరమణ ఒప్పందం పూర్తిగా నీరుగారిపోయింది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను తగ్గించేందుకు పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో ఈ ఒప్పందం కుదిరింది. కానీ, తాజా పరిణామాలతో శాంతి ప్రయత్నాలకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది.ఈ దాడులను కువైట్, బహ్రెయిన్ తీవ్రంగా ఖండించాయి. తమ సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశాయి. మరోవైపు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర స్వరంతో స్పందించారు. ఇరాన్ కనుక ఒప్పందాలను ఉల్లంఘిస్తూ దాడులకు పాల్పడితే, ఆ దేశం "ఇకపై ఉనికిలో ఉండదు" అని తీవ్రంగా హెచ్చరించారు. ఇరాన్ విదేశాంగ శాఖ మాత్రం అమెరికాయే ఒప్పందాన్ని ఉల్లంఘించిందని, తమ సార్వభౌమత్వాన్ని కాపాడుకుంటామని తేల్చి చెప్పింది. ఖతార్, యూఏఈ, జోర్డాన్ వంటి దేశాలు ఇరుపక్షాలు సంయమనం పాటించాలని విజ్ఞప్తి చేశాయి. ఈ దాడుల్లో అమెరికా సిబ్బందికి ఎలాంటి నష్టం జరగలేదని ప్రాథమిక సమాచారం. అయితే, బహ్రెయిన్‌లో ఓ నివాస భవనం దెబ్బతినడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# నిండు జీవితానికి రెండే చుక్కలు - సర్పంచ్ షేక్ సిద్దిక్

ఖమ్మం బ్యూరో (ప్రజా వీక్షణం) జూన్ 28

రఘునాథపాలెం: మండల కేంద్రం లోని పువ్వాడ నగర్ గ్రామం లోని అంగన్వాడీ కేంద్రం లో నేడు 0 నుండి 5 సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ను గ్రామ సర్పంచ్ షేక్ సిద్దిక్ ముఖ్య అతిధి గా పాల్గొని పిల్లలకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమం ను ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతు చిన్న పిల్లల ఆరోగ్యానికి నిండు జీవితానికి రెండు చుక్కలు బలం అని తెలిపారు.



# ఆరోగ్యకరమైన భారతదేశం మన అందరి బాధ్యత: శీలం వెంకటేశ్వరావు

## - వీరభద్రవరంలో ఘనంగా పల్స్ పోలియో కార్యక్రమం

**టి. నర్సాపురం (వెలగపాడు):జూన్ 28 (ప్రజా వీక్షణం)**

చిన్నారుల భవిష్యత్తుకు భరోసానిస్తూ, దేశాన్ని పోలియో రహితంగా మార్చడం మన అందరి సామాజిక బాధ్యతని రాష్ట్ర నాయకులు, జగ్గంపేట పరిశీలకులు, మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పీటీసీ శీలం వెంకటేశ్వరావు పిలుపునిచ్చారు. ఏలూరు జిల్లా టి. నర్సాపురం మండలం వెలగపాడు పంచాయతీ పరిధిలోని వీరభద్రవరం గ్రామంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శీలం వెంకటేశ్వరావు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "రెండు చుక్కలు వేయండి.. పోలియోకు శాశ్వతంగా బై బై చెప్పండి" అని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ తమ ఐదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, ఆరోగ్యకరమైన భారతదేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్య సిబ్బందితో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు జోనుబోయిన వెంకటేశ్వరావు (భాషా), రాచుగొర్ల లక్ష్మయ్య మరియు ఇతర ముఖ్య నాయకులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు. వైద్య సిబ్బంది, పార్టీ శ్రేణులు సమన్వయంతో వ్యవహరించి గ్రామంలోని చిన్నారులందరికీ పోలియో చుక్కలు అందేలా పర్యవేక్షించారు. చిన్నారుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో



తరలివచ్చి తమ పిల్లలకు చుక్కల మందు వేయించారు.

# తిరుమలదేవిపేటలో ఘనంగా పోలియో చుక్కల కార్యక్రమం

## - ప్రారంభించిన జనసేన నాయకులు

## - జట్లా సత్యనారాయణ

**తిరుమలదేవిపేట, జూన్ 28:(ప్రజా వీక్షణం)**


గ్రామంలోని చిన్న పిల్లల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ఈరోజు పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమం అత్యంత ఉత్సాహభరితంగా నిర్వహించబడింది. ఏలూరు జిల్లా టీ. నర్సాపురం మండలం స్థానిక పోలియో కేంద్రం తిరుమలదేవిపేటలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ ప్రముఖ నాయకులు,(ఏఎంసీ) డైరెక్టర్ జట్లా సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా జట్లా సత్యనారాయణ చంటిపిల్లలకు స్వయంగా పోలియో చుక్కలు వేసి ఈ బృహత్తర కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐదేళ్ల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, వారిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రతి ఒక్క తల్లిదండ్రులపై ఉందన్నారు. సమాజాన్ని పోలియో రహితంగా మార్చేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ముఖ్య నాయకులు దాసరి పుల్లారావు, తోట సత్యనారాయణ, తోట రామకృష్ణలతో పాటు పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు వైద్య సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. తమ గ్రామంలో ఈ కార్యక్రమాన్ని చొరవ తీసుకుని ప్రారంభించిన జనసేన నాయకులకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.



# నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు..

**దేవరకద్ర జూన్ 28 ప్రజా వీక్షణం**

నిండు జీవితానికి రెండు పోలియో చుక్కల మందులు చిన్నపిల్లలకు వేయించాలని పదవ వార్డ్ కౌన్సిలర్ అరుణ చంద్రమౌళి అన్నారు. ఆదివారం బలుసుపల్లి గ్రామంలో చిన్నారులకు పోలియో చుక్కల మందులు వేయించారు. ప్రతి ఒక్కరు కూడా చిన్నారులకు చుక్కల మందులు వేయించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది వారు ఆశా వర్కర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.





# బిజెపి పార్టీ కార్యకర్తను పరామర్శించిన జిల్లా కార్యదర్శి సంగల రవీందర్ రెడ్డి

**దేవరకద్ర జూన్ 28 ప్రజా వీక్షణం**

దేవరకద్ర నియోజకవర్గం లో కౌకుంట్ల మండల పరిధిలోని ముచ్చింతల గ్రామ బిజెపి బూతు అధ్యక్షులుగుంజ శ్రీనివాస్ ముదిరాజ్ కి చేతికి ప్యాక్చర్ అయినందువలన ఆదివారం వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని జిల్లా బిజెపి కార్యదర్శి సంగ ల రవీందర్ రెడ్డి, పరామర్శించారు. ఆయన వెంట భారతీయ జనతా పార్టీ కౌకుంట్ల మండల అధ్యక్షులు . బడుగుల రాజేశ్వర్ రెడ్డి , మండల ప్రధాన కార్యదర్శి సూది రెడ్డి అశోక్ వర్ధన్ రెడ్డి , మండల్ సోషల్ మీడియా ఇంచార్జ్ వడ్ల.శంకర్ , బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర , బూత్ అధ్యక్షులు. కొత్త కాపు బుచ్చిరెడ్డి రెడ్డి, రాకేష్ యాదవ్, మడక అంజన్న, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..





# కొయ్యలగూడెంలో ఘనంగా పోలియో చుక్కల కార్యక్రమం

## - ప్రారంభించిన ఎంపీపీ గంజి మాల రామారావు

**కొయ్యలగూడెం, జూన్ 28:(ప్రజా వీక్షణం)**

ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం కొయ్యలగూడెం మండల కేంద్రంలో పోలియో ముక్త సమాజమే లక్ష్యంగా నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. కొయ్యలగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాన్ని కొయ్యలగూడెం మండల పరిషత్ అధ్యక్షులు (ఎంపీపీ) గంజి మాల రామారావు ముఖ్య అతిథిగా విచ్చేసి, చిన్నారులకు పోలియో చుక్కలు వేసి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గంజి మాల రామారావు మాట్లాడుతూ.. ఐదేళ్లలోపు చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. భవిష్యత్తు తరాలను ఆరోగ్యంగా ఉంచేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొయ్యలగూడెం పంచాయతీ మాజీ వార్డు నెంబర్ పూలపల్లి రవికుమార్, స్థానిక వైద్య సిబ్బంది, నర్సులు, ఆశా వర్కర్లు మరియు అంగన్‌వాడీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామంలోని చిన్నారులందరికీ పోలియో చుక్కలు అందేలా వైద్య సిబ్బంది ప్రత్యేక నిఘా ఉంచారు.



# పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయండి.. మున్సిపల్ చైర్ పర్సన్ దమయంతి..

**దేవరకద్ర జూన్ 208 ప్రజా వీక్షణం**

నేటి సమాజంలో పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కూడా కృషి చేయవలసిన బాధ్యత ఎంతైనా ఉన్నది అని మున్సిపల్ చైర్ పర్సన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి అన్నారు. దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో ఆదివారము వివిధ వాడలో వైద్యాధికారులు ఏర్పాటు చేసిన పల్స్ పోలియో చుక్కల మందును చిన్నపిల్లలకు వేశారు. నిండు జీవితానికి రెండు పోలియో చుక్కల మందులు తప్పనిసరిగా వేయించాలని ఆమె కోరారు. తల్లిదండ్రులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ చిన్న పిల్లలకు పోలియో చుక్కల మందులు వేయించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమం మూడు రోజుల వరకు ఉంటుందని వైద్య అధికారులు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమంలో వైద్య అధికారి శరత్ చంద్ర, అంగన్వాడి సూపర్వైజర్ గీత, ఏడో వార్డు కౌన్సిలర్ బీరప్ప, 11వ వార్డు కౌన్సిలర్ వడ్డే రాధా కొండల్, ఒకటో వార్డు కౌన్సిలర్ మాధవి యుగేందర్ రెడ్డి, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.






# అప్పలరాజుగూడెంలో పల్స్ పోలియో

## - ముఖ్యఅతిథులుగా జనసేన సీనియర్ నాయకులు చింతలపూడి నవీన్, మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ తోముదల శ్రీనివాస్

**టీ. నర్సాపురం:జూన్ 28(ప్రజా వీక్షణం)**

"నిండు జీవితానికి రెండు చుక్కలు" అనే నినాదంతో ఏలూరు జిల్లా టీ. నర్సాపురం మండలం అప్పలరాజుగూడెంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ సీనియర్ నాయకులు చింతలపూడి నవీన్, పోలవరం నియోజకవర్గం మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ తోముదల శ్రీనివాస్ ముఖ్యఅతిథులుగా విచ్చేశారు. గ్రామంలోని పోలియో కేంద్రంలో చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేసి వారు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు చింతలపూడి నవీన్, తోముదల శ్రీనివాస్ మాట్లాడుతూ... చిన్నారుల ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు పల్స్ పోలియో ఒక రక్షణ కవచం లాంటిదన్నారు. ఐదేళ్లలోపు పిల్లలున్న ప్రతి ఒక్క తల్లిదండ్రూ బాధ్యతగా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని పిలుపునిచ్చారు. దేశాన్ని పోలియో రహితంగా ఉంచడంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు చేస్తున్న కృషిని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన నాయకులు, కార్యకర్తలు, ఆరోగ్య శాఖ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన ఎమ్మెల్యే సోదరుడు

**దేవరకద్ర జూన్ 28 ప్రజా విక్షణం**

దేవరకద్ర మండలం, చిన్నరాజమూరు గ్రామంలో డీసీసీ సెక్రటరీ ప్రేమ్ కుమార్ యాదవ్ మరియు మ్యాదరి శ్రీను,ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకద్ర ఎమ్మెల్యే .జి. మధుసూదన్ రెడ్డి, సోదరుడు జి. భాస్కర్ రెడ్డి,అనంతరం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు తమ కుటుంబంతరపున (కొత్త బట్టలు పెట్టిన నూతన వస్త్రాలుఅందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హనుమంతు. కాంగ్రెస్ పార్టీ నాయకులు భరత్ కుమార్, గోపాల్, గోవర్ధన్, అన్వేష్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు దేవరకద్ర కు ఎమ్మెల్యే రాక

**దేవరకద్ర జూన్ 28 ప్రజా వీక్షణం .**

దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రానికి సోమవారం ఉదయం పది గంటలకు ఎమ్మెల్యే జీ మధుసూదన్ రెడ్డి వస్తున్నట్లు. మున్సిపాలిటీ చైర్మన్ కొండ దమయంతి గోవర్ధన్ రెడ్డి ఆదివారంఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపాలిటీ కేంద్రంలోని పాత ఎంపీడీవో ఆఫీస్ దగ్గర ఏర్పాటు చేసిన ప్రారంభానికి సిద్ధంగా ఉన్న కోర్టు భవనమును పరిశీలించేందుకు హాజరవుతున్నట్లు తెలిపారు. కనుక మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ ఆయన కోరారు.

ప్రజావీక్షణం దినపత్రిక

# బొర్రంపాలెం పిహెచ్‌సిలో వైద్యాధికారి డాక్టర్ ఆంజనేయులు ఆధ్వర్యంలో పోలియో చుక్కల పంపిణీ

**టీ. నర్సాపురం, జూన్ 28:(ప్రజా వీక్షణం)**



ఏలూరు జిల్లా టీ. నర్సాపురం మండలం బొర్రంపాలెం గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో పోలియో చుక్కల కార్యక్రమం ఆదివారం ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమంలో బొర్రంపాలెం ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ ఆంజనేయులు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజాన్ని పోలియో రహితంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ఐదేళ్లలోపు చిన్నారుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేసి గ్రామంలోని అర్హులైన చిన్నారులందరికీ చుక్కలు వేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారితో పాటు స్థానిక హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, మరియు అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.




# చిన్నారుల ఆరోగ్య రక్షణ అందరి బాధ్యత

- పి.అంకంపాలెంలో లిపల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభించిన ఎమ్మెల్యే
- చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజులి

**పోలవరం, జూన్ 28: (ప్రజా వీక్షణం)**

ఏలూరు జిల్లా పోలవరం మండలంలోని పి. అంకంపాలెం ఎంపీపీ పాఠశాలలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పోలవరం నియోజకవర్గ శాసనసభ్యులు చిర్రి బాలరాజు చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తల్లిదండ్రులు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పిల్లల భవిష్యత్తును సురక్షితం చేసుకోవాలని సూచించారు. దేశాన్ని పోలియో రహిత సమాజంగా తీర్చిదిద్దే నిర్మాణంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా భాగస్వాములు కావాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నాలి శ్రీనివాస్, గుడేల్లి లక్ష్మీనారాయణ, బండారు అనిల్, సిరిబత్తుల స్వామి, గణేష్‌లతో పాటు పలువురు కూటమి నాయకులు, స్థానిక ప్రజలు మరియు ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన జిట్టా శ్రీనివాసరావు

**బాపట్ల : జూన్ 28 (ప్రజా వీక్షణం)**

బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ఆదేశాల మేరకు ఆదివారం బాపట్ల పట్టణంలోని భీమావారిపాలెం 20 వ వార్డులో సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,రోటరీ క్లబ్ అఫ్ బాపట్ల మాజీ అధ్యక్షులు జిట్టా శ్రీనివాసరావు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....అప్పుడే పుట్టిన పిల్లల నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజాన్ని స్థాపించాల్సిందిగా చిన్నారుల తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం షేక్. ఇఫ్తీకర్,ఎం. కమల,అంగన్వాడీ టీచర్ కోటికలపూడి ప్రమీలా రాణి,అంగన్వాడీ హెల్పర్ నెల్లూరి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# శ్రీరామవరం, ఏపుకుంట గ్రామాల్లో ఘనంగా పల్స్ పోలియో కార్యక్రమం

- చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన కూటమి నాయకులు






**టీ. నరసాపురం, జూన్ 28:(ప్రజా వీక్షణం)**

ఏలూరు జిల్లా టీ. నరసాపురం మండల పరిధిలోని శ్రీరామవరం మరియు ఏపుకుంట గ్రామాల్లో పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం ఆదివారం అత్యంత విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొని, స్థానిక పోలియో కేంద్రాలలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ.. ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించి, దేశాన్ని పోలియో రహితంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో ఇటువంటి జాతీయ కార్యక్రమాలు ఎంతో కీలకమని వారు పేర్కొన్నారు. అలాగే గ్రామాల్లోని వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు మరియు అంగన్‌వాడీ టీచర్లు ఉదయం నుంచే పోలియో కేంద్రాల వద్ద అందుబాటులో ఉండి చిన్నారులకు చుక్కల మందు వేశారు. ఈ కార్యక్రమంలో కూటమికి చెందిన ముఖ్య నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్య శాఖ అధికారులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు:టీడీపీ సీనియర్ నాయకులు కాల్నిడి రాంబాబు, కాల్నిడి వెంకటరత్నం, ఏపీగుంట గ్రామపంచాయతీ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు సాధనాల బూసిబాబు, టీ. నరసాపురం మండల క్లస్టర్ ఇంచార్జ్ బచ్చుల వెంకటేశ్వర రావు, ఏపీగుంట పంచాయతీ యూనిట్ ఇంచార్జ్ రమేష్ వర్మ, టీడీపీ నాయకులు సంక్రాంతి సతీష్, లవంకుల శ్రీరంగ వరప్రసాద్ పాల్గొన్నారు. అలాగే జనసేన నాయకులు కాల్నిడి నారాయణరావు, టీ. నరసాపురం బీసీ సెల్ అధ్యక్షులు ఇస్ట్రీనా వీరబాబు, కాల్నిడి తాతయ్య, కాల్నిడి సత్తిబాబు, కాల్నిడి నాయుడుతో పాటు ఏఎన్ఎం నిర్మల, సీహెచ్ఓ, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వర్తమన్నూర్ గ్రామాల్లో కప్పతల్లి ఆటలు... దేవతలకు జలాభిషేకాలు..!

- వర్షాల కోసం గ్రామస్తుల విశ్వాసం.. తరతరాలుగా కొనసాగుతున్న సంప్రదాయం





**ఆదిలాబాద్ బ్యూరో:- ప్రజా వీక్షణం**

వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పండాలని, గ్రామంలో సుభిక్షం నెలకొనాలని ఆకాంక్షిస్తూ ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలోని వర్తమన్నూర్ గ్రామాల్లో ఆదివారం గ్రామస్తులు సంప్రదాయబద్ధంగా కప్పతల్లి ఆటలు నిర్వహించి గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు, జలాభిషేకాలు చేశారు. ప్రకృతితో మమేకమైన ఈ ఆచారం గ్రామీణ సంస్కృతికి ప్రతీకగా నిలుస్తూ నేటికీ విశ్వాసంతో కొనసాగుతోంది. ఉదయం నుంచే మహిళలు, యువకులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని కప్పతల్లిని అలంకరించి గ్రామ వీధుల్లో ఊరేగించారు. "వానదేవా... కరుణించు", "పంటలు పండేలా వర్షాలు కురిపించు" అంటూ భక్తిగీతాలు పాడుతూ గ్రామమంతా తిరిగారు. ప్రతి ఇంటి ముందు గ్రామస్తులు నీళ్లు పోసి కప్పతల్లికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. వ్యవసాయమే ప్రధాన జీవనాధారంగా ఉన్న వర్తమన్నూర్ గ్రామాల్లో ఇటీవల తగినంత వర్షపాతం లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పొలాల్లో విత్తనాలు వేసిన రైతులు సకాలంలో వర్షాలు కురవాలని ఆశగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో మంచి వర్షాలు కురిసి పంటలు పుష్కలంగా పండాలని, చెరువులు, కుంటలు నిండాలని, భూగర్భ జలాలు పెరగాలని, పశువులకు తాగునీటి కొరత లేకుండా ఉండాలని గ్రామస్తులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం గ్రామ దేవతల ఆలయాల్లో పాలు, నీటితో జలాభిషేకాలు చేసి, కొబ్బరికాయలు కొట్టి, నైవేద్యాలు సమర్పించారు. గ్రామంలో శాంతి, సుభిక్షం నెలకొని ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలని భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామంలోని పెద్దలు, మహిళలు, యువత, చిన్నారులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని సంప్రదాయాన్ని నిలబెట్టారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ, కప్పతల్లి ఆటలు నిర్వహిస్తే వర్ష దేవుడు ప్రసన్నమై సమృద్ధిగా వర్షాలు కురుస్తాయనే



నమ్మకం పూర్వకాలం నుంచి కొనసాగుతోందని తెలిపారు. శాస్త్రీయంగా దీనికి ఆధారాలు లేకపోయినా, ప్రకృతిని ఆరాధించే గ్రామీణ జీవన విధానంలో ఈ సంప్రదాయానికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. ప్రకృతిపై ప్రేమను, సమాజంలో ఐక్యతను పెంపొందించే ఇలాంటి ఆచారాలు గ్రామీణ సంస్కృతి గొప్పతనాన్ని చాటుతున్నాయని పేర్కొన్నారు. ఆధునిక కాలంలోనూ పూర్వీకుల సంప్రదాయాలను మరువకుండా యువతరం సైతం ఈ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొనడం విశేషం. వర్షాలు కురిసి రైతుల కష్టాలు తీరాలని, పంటలు సమృద్ధిగా పండాలని గ్రామస్థులంతా ఏకస్వరంతో ప్రార్థించారు. వ్యవసాయంపై ఆధారపడిన గ్రామీణ జీవితంలో కప్పతల్లి ఆటలు కేవలం ఒక ఆచారం మాత్రమే కాదు... ప్రకృతిపై ఉన్న విశ్వాసానికి, రైతు ఆశలకు, గ్రామీణ సంస్కృతికి ప్రతిబింబంగా నిలిచే జీవంతమైన సంప్రదాయం. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సిడం ప్రభాకర్, మాజీ సర్పంచులు, మరియు గ్రామ పెద్దలు ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పోలవరంలో ఘనంగా పోలియో చుక్కల కార్యక్రమం

- చిన్నారుల ఆరోగ్యమే పరమావధి:

ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు

**పోలవరం, జూన్ 28 (ప్రజా వీక్షణం):**

పోలవరం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో (పీహెచ్‌సీ) పల్స్ పోలియో కార్యక్రమం ఆదివారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి పోలవరం నియోజకవర్గ కూటమి ముఖ్య నాయకులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన చిన్నారికి స్వయంగా పోలియో చుక్కలు వేసి ఈ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బొరగం శ్రీనివాసులు మాట్లాడుతూ, ఐదు సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి తల్లిదండ్రులు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని పిలుపునిచ్చారు. "చిన్నారుల ఆరోగ్యమే ప్రభుత్వ పరమావధి" అని పేర్కొంటూ, భవిష్యత్తు తరాలను పోలియో రహితంగా మార్చేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న ఈ బృహత్తర చర్యల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ముఖ్యంగా గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లోని ప్రతి బిడ్డకూ పోలియో చుక్కలు అందేలా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు చేస్తున్న కృషిని ఆయన ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ వైద్యులు డాక్టర్ కె. మురళీధర్, డాక్టర్ కె. వాసు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందితో పాటు కూటమి (తెలుగుదేశం పార్టీ) నాయకులు, కార్యకర్తలు మరియు చిన్నారుల తల్లులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# చిలకల్లులో వైభవంగా పల్స్ పోలియో కార్యక్రమం

- ఐదేళ్ల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలి
- ' నిండు జీవితానికి రెండు చుక్కలు' కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య)

**చిలకల్లు (జగ్గయ్యపేట), జూన్ 28 (ప్రజా వీక్షణం):**

"నిండు జీవితానికి రెండు చుక్కలు" అనే నినాదంతో ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు ఇప్పించాలని జగ్గయ్యపేట శాసనసభ్యులు (ఎమ్మెల్యే) శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్య పేట నియోజకవర్గం పరిధిలోని చిలకల్లు గ్రామ సచివాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్న పిల్లలకు స్వయంగా పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ మీడియాతో మాట్లాడుతూ, గతంలో భారతదేశంలో పోలియో వ్యాక్సిన్ అందుబాటులో లేకపోవడం వల్ల ఎందరో పిల్లలు ఈ వ్యాధి బారిన పడి తీవ్ర ఇబ్బందులు పడ్డారని గుర్తుచేశారు. కానీ, నేడు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం చేపడుతున్న ఉచిత పోలియో వ్యాక్సినేషన్ ప్రక్రియ వల్ల దేశం పోలియో రహిత దేశంగా మారిందని సంతోషం వ్యక్తం చేశారు."భారతదేశం ప్రస్తుతం పోలియో రహిత దేశంగా ఉన్నప్పటికీ, ప్రపంచంలోని కొన్ని దేశాల్లో ఈ మహమ్మారి ఇంకా పూర్తిగా నశించలేదు. అది మళ్లీ మన దేశంలోకి ప్రవేశించే ప్రమాదం ఉంది. కాబట్టి, మన పిల్లలకు రక్షణ కల్పించడంలో తల్లిదండ్రులు ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదు. పోలియో మోతాదును ప్రతిసారి అందిస్తూ, పోలియోపై విజయం సాధించడంలో దేశానికి తోడ్పడాలి." అని శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య), ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ మండల పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, సొసైటీ అధ్యక్షులు యానాల గోపి, కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే వైద్యారోగ్య సిబ్బంది విభాగం నుంచి ప్రభుత్వ హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సృజిని, ఎంపీహెచ్ఏ షేక్ మదర్ బి, ఏడబ్ల్యూడబ్ల్యూ షేక్ అల్లాబి, ఆశా వర్కర్ పి. మాధురి, ఇతర అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# చిన్నారుల నిండు జీవితానికి రెండు చుక్కలు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొండపల్లి రవి

- టీ. నరసాపురం బస్టాండ్ సెంటర్ లో పోలియో కేంద్రం ప్రారంభం
- ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపు

**టీ. నరసాపురం జూన్ 28(ప్రజా వీక్షణం)**

పోలియో రహిత రాష్ట్రంగా, దేశంగా మార్చేందుకు ఐదు సంవత్సరాల లోపు చిన్నారుల నిండు జీవితానికి 'రెండు చుక్కలు' ఎంతో అవసరమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొండపల్లి రవి అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఏలూరు జిల్లా టీ. నరసాపురం మండల పరిధిలోని బస్టాండ్ సెంటర్ లో ఏర్పాటు చేసిన పోలియో చుక్కల కేంద్రాన్ని స్థానిక ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బందితో కలిసి ఆయన ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా కొండపల్లి రవి మాట్లాడుతూ.. భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసిందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమాజంలో పోలియో మహమ్మారిని పూర్తిగా తరిమికొట్టేందుకు తల్లిదండ్రులు బాధ్యతగా తమ పిల్లలకు చుక్కల మందు వేయించాలని పిలుపునిచ్చారు."పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. ఐదేళ్లలోపు చిన్నారులు ఉన్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి వారి భవిష్యత్తుకు రక్షణ కల్పించాలి."అని కొండపల్లి రవి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు చిన్నారుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రైతు భరోసా కు దరఖాస్తు చేసుకోండి..

**దేవరకద్ర జూన్ 28 ప్రజా విక్షణం**



నూతనంగా పాస్బుక్ వచ్చిన రైతులు తప్పకుండా రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ అధికారి రాజేందర్ అగర్వాల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జులై 15వ తేదీ లోపు నూతనంగా రిజిస్ట్రేషన్ చేసుకొని కొత్తగా పాసుబుక్కు వచ్చిన రైతులు జులై ఐదు లోపు రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. ఆయా గ్రామాలలోని రైతు వేదికల దగ్గర రైతు పాసుబుక్కు, ఆధార్ కార్డు, బ్యాంకు పాసుబుక్కు, జతపరిచి వ్యవసాయ ఏఈఓ లకు అందించాలన్నారు. మండలంలోని వివిధ గ్రామాలలో రైతులు ప్రతి ఒక్కరు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

# ఈశ్వర వీరప్పయ్య సామి దేవస్థానం చైర్మన్ రేసులో జవహర్

**దేవరకద్ర జూన్ 28 ప్రజా వి క్షణం**



దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో స్థానిక ఈశ్వర వీరప్పయ్య స్వామి దేవస్థానం రేసులో గ్రామానికి చెందిన బిసి యువ నాయకుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జవహర్ ముందంజలో ఉన్నాడు. ఈసారి దేవస్థానం చైర్మన్ పదవి బీసీలకు సముచిత న్యాయం కల్పించాలని పలువురు బిసిలు కోరుతున్నారు. గతంలో దేవస్థానం పదవి ఓసిలకు ఇవ్వడం వల్ల ఈసారి బీసీలకు ఇవ్వాలని బిసి నాయకులు కోరుతున్నారు. జవహర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం ఎన్నో సేవ చేశారని ఆయన గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో ఉన్నారని అలాంటి సీనియర్ నాయకులకు గుర్తింపు ఇవ్వాలని పలువురు కోరుతున్నారు. ఈ విషయమై ఎమ్మెల్యే కూడా ఏదేమైనా కూడా ఈసారి దేవస్థానం చైర్మన్ పదవి బీసీల వైపే మొగ్గుచూపుతున్నట్టు కార్యకర్తల ద్వారా తెలిసింది. జవహర్ కూడాప్రజలకు అందుబాటులో ఉండి అన్ని విధాల సేవా కార్యక్రమాలు చేస్తారని అందుకోసం అలాంటి వ్యక్తికి చైర్మన్ పదవి ఇవ్వాలని బిసి సంఘం నాయకులు కోరుతున్నారు.

# "నిండు ప్రాణానికి రెండు చుక్కలు"

- జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్ పాయి

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 28 (ప్రజా వీక్షణం న్యూస్)**

హనుమకొండ జిల్లాలో జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్ పాయి ప్రారంభించారు. జిల్లా లో 05 ఏళ్ల వయస్సు గల 84,301 మంది చిన్నారుల కు పోలియో చుక్కలు వేయాలని లక్ష్యంగా పెట్టు కున్నారు. ఇందుకోసం 460 పోలియో బూత్‌లు, 27 మొబైల్ బృందాలు, 12 ట్రాన్సిట్ బృందాలు, 27 పర్యవేక్షణ బృందాలతో పాటు 1,804 మంది సిబ్బందిని నియమించారు. ప్రతి ఐదేళ్లలోపు చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులు తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.



# ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరి జాయింట్ కలెక్టర్ భావన వశిష్ఠ

**బాపట్ల : జూన్ 28 (ప్రజా వీక్షణం)**

అప్పుడే పుట్టిన పిల్లల నుంచి ఐదేళ్ల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా రెండు పోలియో చుక్కలు వేయించాలని బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ భావన వశిష్ఠ పిలుపునిచ్చారు.ఆదివారం బాపట్ల జిల్లా చీరాల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్బంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. .పోలియో చిన్నారులను శాశ్వత వైకల్యానికి గురిచేసే ప్రమాదకర వ్యాధి అని,ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం ద్వారా సంపూర్ణ రక్షణ కల్పించవచ్చని తెలిపారు.సాధారణ టీకాలు వేయించుకున్న పిల్లలకు కూడా పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని సూచించారు.జిల్లాలోని అన్ని పోలియో చుక్కల కేంద్రాలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకుని ఐదేళ్లలోపు ఒక్క చిన్నారి కూడా మిస్ కాకుండా పోలియో చుక్కలు వేయించాలని ఆమె కోరారు.



# నిండు జీవితానికి రెండు చుక్కలు -పోలియో చుక్కలు చిన్నారులకీ ఆరోగ్య కర భవిష్యత్తుకిచ్చే భరోసా..

**దేవరకద్ర జూన్ 28 ప్రజా విక్షణం**

చిన్నచింతకుంట మండల పరిధిలోని చిన్న వడ్డేమాన్ గ్రామంలో పల్స్ పోలియో చుక్కల కార్యక్రమంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించిన చిన్న వడ్డేమాన్ గ్రామ సర్పంచ్ వట్టెం స్వప్న శివకుమార్ మరియు మండల తాసిల్దార్ ఎల్లయ్య సార్ , మరియు చిన్న వడ్డేమాన్ గ్రామ ప్రాథమిక కేంద్రానికి చెందిన డాక్టర్, అభినయ్ ప్రతి చిన్నారికి పల్స్ పోలియో చుక్కలు వేయిద్దాం... పోలియో రహిత భారత నిర్మాణంలో మన వంతు బాధ్యతను నెరవేర్చుదాం.రెండు చుక్కలు. జీవితానికి రక్షణ! ప్రతి ఐదేళ్లలోపు చిన్నారికి తప్పకుండా పల్స్ పోలియో చుక్కలు వేయించండి. రెండు చుక్కలు వేయిద్దాం... పోలియోకు శాశ్వతంగా వీడ్కోలు పలుకుదాం ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆత్మకూరు వినోద్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అమారేష్, యూత్ అధ్యక్షులు ప్రదీప్, దయానంద్ ఎ,రాజు, ఎ,శేఖర్ బెజీని రాజు, తదితరులు పాల్గొన్నారు.





# నిండైన జీవితానికి రెండు చుక్కలే బలం శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి దొర

- చేగొండపల్లి హెల్త్ సెంటర్‌లో పోలియో కేంద్రం సందర్శన

**పోలవరం జూన్ 28:(ప్రజా వీక్షణం)**

"నిండైన జీవితానికి రెండు చుక్కలే బలం" అని ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ (శాప్) డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి దొర అన్నారు. పోలవరం మండలం చేగొండపల్లి హెల్త్ సెంటర్ నందు ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా వైద్య అధికారులతో కలిసి అక్కడకు వచ్చిన చిన్నారులకు ఆమె స్వయంగా పోలియో చుక్కలు వేశారు.అనంతరం జగదీశ్వరి దొర మాట్లాడుతూ... పోలియో వంటి ప్రాణాంతక వ్యాధులను సమాజం నుంచి పూర్తిగా నిర్మూలించాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. "పోలియో రహిత సమాజం కోసం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇటువంటి కార్యక్రమాలకు ప్రజలందరూ సంపూర్ణ సహకారం అందించాలి. ఐదేళ్ల లోపు పిల్లలున్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి." అని కొవ్వాసు జగదీశ్వరి దొర, శాప్ డైరెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





# బాధితుడు కుటుంబానికి ఆర్థిక సాయం

**దేవరకద్ర జూన్ 28, ప్రజా విక్షణం**

దేవరకద్ర మండల పరిధిలోని గురకొండ రోడ్డు మీద స్టేజ్ దగ్గర నడుచుకుంటూ పోతూ కిందపడి అక్కడికి అక్కడే చనిపోయినాడు. విషయం తెలిసిన గ్రామ సర్పంచ్ దాసరి చినమ్మ ఉషనప్ప వారి ఇంటికి పోయి భార్య పిల్లలను పరామర్శించి ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి,ఆదేశాల మేరకు కుటుంబ సభ్యులకు ఆదివారం ఆర్థిక సాయం కిందా రూపాయలు 4000 ఆర్థిక సాయం చేశారు పరామర్శించిన వారిలో కాంగ్రెస్ కార్యకర్తలు వార్డ్ మెంబెర్స్ కులస్తులు, పెద్దలు పాల్గొన్నారు.

ప్రజావీక్షణం
దినపత్రిక

# ఐదేళ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి

## - నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం

**బాపట్ల : జూన్ 28 (ప్రజా వీక్షణం)**

ఐదేళ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం కోరారు. ఆదివారం చిలకలూరిపేట రూరల్ పోలీస్ స్టేషన్ వద్ద చిలుకూరి శ్రీరామమూర్తి ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో శిబిరంలో రావు సుబ్రహ్మణ్యం పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం కోసం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తుందన్నారు." ఈరోజు వేసే చిన్న చుక్క రేపటి పోలియో రహిత భవిష్యత్తుకు పెద్ద భరోసా " అని అన్నారు. తల్లిదండ్రులు వాయిదా వేయకుండా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో 5 వ వార్డు సచివాలయ సిబ్బంది కొప్పిశెట్టి నాగలక్ష్మి, సీ. హెచ్. మరియు కుమారి తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి తోట లక్ష్మీనారాయణ

**పోలవరం, జూన్ 28:(ప్రజా వీక్షణం)**

మన దేశం నుంచి పోలియో మహమ్మారిని ఎప్పుడో తరిమికొట్టామని, కానీ అది మళ్ళీ భవిష్యత్ తరాల దరిచేరకుండా ఉండాలంటే తల్లి దండ్రులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి తోట లక్ష్మీనారాయణ హితవు పలికారు. అందుకోసమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా, ప్రతిష్టాత్మకంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఒక మహాయజ్ఞంలా నిర్వహిస్తూ వస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రతి ఏడాది పోలియో ఆదివారం పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తూ వస్తోన్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆదివారం పోలవరం అసెంబ్లీ నియోజకవర్గంలో ఆహ్లాదకర వాతావరణంలో చేపట్టారు. ఇందులో భాగంగానే ఏలూరు జిల్లా టీ. నర్సాపురం మండలంలోని స్థానిక తిరుమలదేవిపేట పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రంలో చిన్నారులకు ఆయన స్వయంగా వ్యాక్సిన్ వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తోట లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. ఐదేళ్లలోపు పిల్లలందరికీ ఖచ్చితంగా పోలియో చుక్కలు వేయించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు.



సమాజాన్ని పోలియో రహితంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ ప్రభుత్వ కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. అనంతరం పోలియో చుక్కల పంపిణీ తీరును పరిశీలించి, వైద్యాధికారులకు, సిబ్బందికి ఆయన పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గూటాలలో ఘనంగా పల్స్ పోలియో కార్యక్రమం

## - ఐదేళ్లలోపు చిన్నారులకు చుక్కల మందు వేయించిన ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి

**పోలవరం, జూన్ 28 (ప్రజా వీక్షణం):**

పోలవరం మండలం గూటాల గ్రామంలో పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. పోలవరం మండల పరిషత్ అధ్యక్షులు (ఎంపీపీ) సుంకర వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి మాట్లాడుతూ, దేశాన్ని పోలియో రహితంగా ఉంచేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని తల్లిదండ్రులందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఐదేళ్లలోపు వయసున్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఆయన కోరారు. "పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి కుటుంబం భాగస్వామ్యం కావాలి. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో పల్స్ పోలియో కార్యక్రమం ఎంతో కీలకమైనది." అని సుంకర వెంకటరెడ్డి, పోలవరం ఎంపీపీ తెలిపారు. అలాగే భవిష్యత్తు తరాలు ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ పల్స్ పోలియోను విజయవంతం చేయాలని ఆయన కోరారు. గ్రామంలోని వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి, ఏ ఒక్క చిన్నారి కూడా విడిపోకుండా చుక్కల మందు అందించాలని సూచించారు.



ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ ప్రముఖులు, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో తల్లులు తమ చిన్నారులతో కలిసి పాల్గొన్నారు.

# పాత పట్టిసీమలో ఘనంగా 'పల్స్ పోలియో'.. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ మన అందరి బాధ్యత

## - ఐదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా చుక్కలు వేయించాలి:
## - జనసేన గ్రామ కమిటీ అధ్యక్షులు కరీబండి గనిరాజు

**పోలవరం, జూన్ 28 (ప్రజా వీక్షణం):**

ఏలూరు జిల్లా పోలవరం మండలం పాత పట్టిసీమ గ్రామ ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. పాత పట్టిసీమ జనసేన గ్రామ కమిటీ అధ్యక్షుడు కరీబండి గనిరాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కరీబండి గనిరాజు మాట్లాడుతూ, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో పల్స్ పోలియో కార్యక్రమం ఎంతో కీలకమైందని పేర్కొన్నారు. ఐదేళ్లలోపు ఉన్న ప్రతి చిన్నారికి తల్లిదండ్రులు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, తద్వారా పోలియో వంటి మహమ్మారి బారిన పడకుండా, అంగవైకల్యం రాకుండా తమ పిల్లలను కాపాడుకోవాలని ఆయన సూచించారు. "పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతి కుటుంబం ఒక సామాజిక బాధ్యతగా భావించి సద్వినియోగం చేసుకోవాలి. గ్రామంలోని అర్హులైన చిన్నారులందరికీ పోలియో చుక్కలు అందేలా ప్రతి ఒక్కరూ సహకరించాలి." అని కరీబండి గనిరాజు, జనసేన గ్రామ కమిటీ అధ్యక్షుడు తెలియజేశారు. అంతేకాకుండా గ్రామంలో వంద శాతం పోలియో చుక్కల కార్యక్రమం విజయవంతం కావడానికి స్థానిక వైద్య సిబ్బందితో పాటు ఆశా వర్కర్లు కూటమి నాయకులు చొరవ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాత పట్టిసీమ జనసేన గ్రామ ఉపాధ్యక్షుడు పందిటి రాంకి, మాదేపల్లి హరిబాబు, ప్రసాద్, ఆశా వర్కర్లు, కూటమి నాయకులు మరియు స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఎల్ఎన్‌డీ పేటలో 13వ రోజుకు చేరిన 'ఎస్ఐఆర్' కార్యక్రమం

## - ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేసిన
## - వైఎస్సార్‌సీపీ బీఎల్ఏలు

**పోలవరం, జూన్ 28 (ప్రజా వీక్షణం):**

పోలవరం మండలం ఎల్ఎన్‌డీ పేట గ్రామంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం ముమ్మరంగా సాగుతోంది. ఇందులో భాగంగా శనివారం నాటికి ఈ కార్యక్రమం విజయవంతంగా 13వ రోజుకు చేరుకుంది. వైఎస్సార్‌సీపీ నాయకులు బాపిరాజు, పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్లను కలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు 'ఎస్ఐఆర్' కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యాన్ని, ఓటరు జాబితాలో తమ వివరాలను ధృవీకరించుకోవాల్సిన ఆవశ్యకతను వారు క్షుణ్ణంగా వివరించారు. అనంతరం అర్హులైన ఓటర్లందరికీ ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీఎల్ఏలు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో కీలకమైనది. ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా చూసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. ప్రజలందరూ తమకు అందించిన ఎన్యూమరేషన్ ఫారాలను సక్రమంగా నింపాలి. ప్రస్తుత ఓటరు జాబితాలోని తమ వివరాలను ఒకసారి సరి చూసుకుని, పేరు, వయస్సు లేదా చిరునామాలో ఏవైనా మార్పులు చేర్పులు ఉంటే వెంటనే సవరణలు చేస ుకోవాలని అన్నారు. అలాగే అర్హులైన ప్రతి ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అధికారులు మరియు బీఎల్ఏలకు తగిన సమాచారం అందిస్తూ ఈ ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో



స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఏరియా వైద్యశాలలో పండ్లు, మజ్జిగ పంపిణీ

**బాపట్ల : జూన్ 28 (ప్రజా వీక్షణం)**

బాపట్ల పట్టణంలోని అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో ఆదివారం సమాజ సేవకురాలు బండ్రెడ్డి రజని క్షతగాత్రులకు పండ్లు మరియు మజ్జిగ ప్యాకెట్ లను అందజేశారు. క్షతగాత్రుల ఆరోగ్య విషయాలు తెలుసుకుని ధైర్యంగా ఉండాలని,మందులు సమయం ప్రకారం తీసుకుని తొందరగా కోలుకోవాలని తెలియజేశారు. మానవ సేవే మాధవ సేవా అని పేర్కొన్నారు.



# శ్రీనివాసపురం గ్రామంలో ఘనంగా పల్స్ పోలియో కార్యక్రమం: పాల్గొన్న జనసేన నాయకులు, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ

**శ్రీనివాసపురం జూన్ 28(ప్రజా వీక్షణం)**

"నిండు జీవితానికి రెండు చుక్కలు" అనే నినాదంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమం శ్రీనివాసపురం గ్రామంలో అత్యంత ఉత్సాహంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ప్రముఖ నాయకులు, స్థానిక జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పోలియో కేంద్రంలో ఆయన స్వయంగా పాల్గొని, ఐదు సంవత్సరాల లోపు వయసున్న చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేశారు. అలాగే పోలియో చుక్కలు వేసిన అనంతరం పోల్నాటి బాబ్జీ మీడియాతో మాట్లాడుతూ సమాజాన్ని పోలియో రహితంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కదలాలని ఆయన పిలుపునిచ్చారు. చిన్నారుల ఆరోగ్యమే దేశానికి శ్రీరామరక్ష. ఐదేళ్ల లోపు పిల్లలున్న ప్రతి తల్లిదండ్రూ ఖచ్చితంగా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలి. ఒక్క చిన్నారి కూడా ఈ కార్యక్రమానికి దూరం కాకూడదు అంటూ పోల్నాటి బాబ్జీ, జనసేన నాయకులు మరియు జెడ్పీటీసీ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన కార్యకర్తలు, గ్రామ ప్రముఖులు, వైద్య సిబ్బంది మరియు అంగన్‌వాడీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చిన్నారులకు పోలియో చుక్కలు వేయించడానికి తల్లులు ఉదయం నుంచే కేంద్రానికి తరలివచ్చారు.



ప్రజావీక్షణం
దినపత్రిక
GENERAL NEWS
7
29 సోమవారం, జూన్ 2026
www.prajaveekshanam.in

# పోలియో రహిత సమాజానికి కృషి చేద్దాం

- ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

**తాడేపల్లిగూడెం ప్రతినిధి, జూన్ 28 (ప్రజా వీక్షణం)**

ఐదేళ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ సూచించారు. జాతీయ పల్స్ పోలియో దినోత్సవం సందర్భంగా తాడేపల్లిగూడెంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ పోలియో వ్యాధి నుంచి చిన్నారులను రక్షించేందుకు తల్లిదండ్రులు తప్పనిసరిగా 5 సంవత్సరాల లోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయించాలని కోరారు. నియోజకవర్గంలో మొత్తం 52 కేంద్రాల ద్వారా సుమారు 26 వేల మంది చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయించామని తెలిపారు. ఇటీవల పోలియో కేసులు గుర్తించిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమై దేశవ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని పేర్కొన్నారు. ఇంటింటికీ అవగాహన కార్యక్రమాలు కూడా చేపడుతున్నప్పటికీ, తల్లిదండ్రులు ఆరోగ్య సిబ్బంది ఇంటికి వస్తారని ఎదురుచూడకుండా స్వచ్ఛందంగా సమీప పోలియో కేంద్రానికి వెళ్లి పిల్లలకు చుక్కలు వేయించాలని సూచించారు. పిల్లల ఆరోగ్యమే కుటుంబానికి, సమాజానికి బలమని తెలిపారు. పోలియో చుక్కలు వేయించకపోతే చిన్నారులు శాశ్వత వైకల్యానికి గురయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వం ఉచితంగా కల్పించిన ఈ అవకాశాన్ని ప్రతి కుటుంబం వినియోగించుకుని పోలియో రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేస్తున్న నరేంద్ర మోదీ నాయకత్వానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం. యేసుబాబు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన టిడిపి నేత శీలం వెంకటేశ్వరరావు

**బొర్రంపాలెం జూన్ 28(ప్రజా వీక్షణం)**

బొర్రంపాలెం గ్రామ వాస్తవ్యులు కోడూరి రాంబాబు కుమారుడి వివాహ వేడుకకు శనివారం పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఈ వేడుకలో తెలుగుదేశం పార్టీ (టిడిపి) నాయకులు, మాజీ ఎంపీపీ, జెడ్పీటీసీ మరియు జగ్గంపేట నియోజకవర్గ పరిశీలకులు శీలం వేంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వివాహ వేడుకకు విచ్చేసిన ఆయనకు వరుని కుటుంబ సభ్యులు ఘన స్వాగతం పలికారు. వేదికపై వధూవరులకు పుష్పగుచ్ఛం అందించి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని శీలం వెంకటేశ్వరరావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు టిడిపి నాయకులు గండబోయిన శ్రీను, కే.వీ.వీ. సత్యనారాయణ, రవి, భాస్కర్ మరియు స్థానిక ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని వధూవరులకు తమ ఆశీస్సులు అందజేశారు.



# ఎదురెదురుగా రెండు బైకులు ఢీకొని ఇద్దరు యువకులు మృతి

- బాపట్ల జిల్లా రేపల్లె పరిధిలో జరిగిన ఘటన - ఒక వ్యక్తికి తీవ్ర గాయాలు

**బాపట్ల : జూన్ 28 ( ప్రజా వీక్షణం )**

రెండు మోటార్ బైకులు ఎదురెదురుగా బలంగా ఢీకొనడంతో ఇద్దరు యువకులు మృతి చెంది,ఒక వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన ఆదివారం బాపట్ల జిల్లా రేపల్లె మండలం పెనుమూడి రోడ్డు టపాసుల దుకాణం వద్ద జరిగింది.కృష్ణా జిల్లా కోడూరు మండలం హేరాలకు చెందిన బాపయ్య అనే వ్యక్తి తన భార్య,కుమారుడితో కలిసి బైక్ పై వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది.రేపల్లె – పెనుమూడి రోడ్డు మార్గంలో ప్రయాణిస్తున్న సమయంలో వీరికి ఎదురుగా వచ్చిన మరో బైక్ బలంగా ఢీకొట్టింది.బాపనయ్యతో పాటు అవతలి బైక్ పై ప్రయాణిస్తున్న యువకుడు ఇద్దరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బాపనయ్య కుమారుడిని చికిత్స నిమిత్తం గుంటూరు ఆసుపత్రికి తరలించారు.మృతి చెందిన మరో యువకుడి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు జరుగుపుతున్నట్లు తెలిపారు.



# కొమరం భీమ్ చౌక్ వద్ద తప్పిన విద్యుత్ ప్రమాదం

- త్వరితగతిన స్పందించిన మున్సిపల్ యంత్రాంగం..

**సిర్పూర్ కాగజ్ నగర్ ప్రతినిధి: జూన్ 28 (ప్రజావీ క్షణం న్యూస్ )**

ఆసిఫాబాద్ పట్టణంలోని కొమురం భీమ్ జంక్షన్ నుండి కలెక్టరేట్ వరకు ఉన్న రోడ్డు డివైడర్ల స్ట్రీట్ లైట్లకు సంబంధించిన విద్యుత్ కనెక్షన్ వైరు కొమరం భీమ్ చౌక్ వద్ద ప్రమాదకరంగా డ్యామేజ్ అయింది. దీనివల్ల స్థానికులు లేదా అటుగా వెళ్లే వాహనదారులు ప్రమాదవశాత్తు కరెంట్ షాక్‌కు గురయ్యే అవకాశం ఉందని గమనించిన స్థానికులు, వెంటనే మున్సిపల్ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే మున్సిపల్ చైర్ పర్సన్ ఆకాష్, వైస్ చైర్ పర్సన్ ఎండి అహ్మద్, మున్సిపల్ కమిషనర్ అంజయ్య సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పరిస్థితి తీవ్రతను సమీక్షించి, మున్సిపల్ విద్యుత్ సిబ్బందిని అప్రమత్తం చేసి సిబ్బందితో కలిసి యుద్ధప్రాతిపదికన డ్యామేజ్ అయిన విద్యుత్ వైరుకు మరమ్మత్తులు చేయించి, ముప్పు తప్పించారు. మున్సిపల్ యంత్రాంగం త్వరితగతిన స్పందించి ప్రమాదాన్ని నివారించడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బాలకృష్ణతో పాటు మున్సిపల్ అధికారులు, విద్యుత్ విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# పల్లగిరి గట్టుపై వైభవంగా శ్రీ కనకదుర్గమ్మ కళ్యాణోత్సవం

**పల్లగిరి (నందిగామ), జూన్ 28 (ప్రజా వీక్షణం):**

ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం పల్లగిరి కొండపై వెలసిన శ్రీ శక్తి నిలయంలో శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి వార్షిక కళ్యాణ మహోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. అర్చకులు పూజారి రాజేష్ శర్మ, దాములూరు శ్రీనివాస్ శర్మల ఆధ్వర్యంలో స్వామి, అమ్మవార్ల కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ వేడుకకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. రాఘవపురం గ్రామానికి చెందిన కోట రాంబాబు సహకారంతో, గోపి శ్రీనివాస జ్యుయలర్స్ వారు ఉత్సవ కరపత్రాలను వితరణ చేశారు. అనంతరం భక్తులకు భారీగా అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అనుమాలు జనార్ధన్, కమిటీ సభ్యుడు గంగుల దుర్గ ప్రసాద్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.






# కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి పివి నరసింహారావు ను అవమాన పరుస్తునే ఉంది

- దేశానికి పి.వి. నరసింహారావు చేసిన సేవలు చిరస్మరణీయం.
- ఈరోజు కూడ ప్రభుత్వం కరీంనగర్ ఉజ్వల పార్క్‌లో ఉన్న పివి విగ్రహానికి దండకూడ వెయ్యలేదు.
- తెలంగాణ రక్షణ సేన పివి నరసింహారావు విగ్రహాన్ని శుభ్ర పరిచి దండవేసి నివాళులు అర్పించాడం జరిగింది.
- గుంజపడుగు హరిప్రసాద్‌జిల్లా బాధ్యుడుతెలంగాణ రక్షణ సేన, కరీంనగర్

**కరీంనగర్ (ప్రజా వీక్షణం)**

తెలంగాణలోని కరీంనగర్ జిల్లా వంగర గ్రామంలో పుట్టి పెరిగిన పివి నరసింహారావు దేశ ప్రధానమంత్రిగా ఈ దేశానికి ఎనలేని సేవలు చేసినారని అనేక భాషలు తెలిసిన బహుభాషా కోవిదుడు మన పివి. స్వాతంత్ర్య ఉద్యమంలో కూడ తనదైన శైలిలో పాత్ర పోషించారు రాజకీయాలలో మంథని నుండి ఎమ్మెల్యేగా మంత్రిగా, ముఖ్యమంత్రిగా పని చేసిన సమయంలో అనేక భూ సంస్కరణలు తెచ్చారు బలోపేతం కావడానికి అరోజు పివి తీసుకున్న నిర్ణయాలే ఒక కరణం అని వారు అన్నారు.

# నందిగామలో 'మన్ కీ బాత్' 135వ ఎపిసోడ్ వీక్షణ

**నందిగామ, జూన్ 28 (ప్రజా వీక్షణం):**

ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో 'మన్ కీ బాత్' 135వ ఎపిసోడ్ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. భారతీయ జనతా యువమోర్చా (బిజెపి యువజన విభాగం) ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు గొటిక శివకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వసతి గృహ విద్యార్థులతో కలిసి ఈ కార్యక్రమాన్ని వీక్షించారు. జూన్ నెలలో దేశం సాధించిన అద్భుత విజయాలు, వివిధ రంగాలలోని స్ఫూర్తిదాయక గాథలను వివరిస్తూ గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ దేశ ప్రజలకు అందించిన సందేశాన్ని విద్యార్థులు ఆసక్తిగా విన్నారు. కార్యక్రమం అనంతరం బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు గొటిక శివకృష్ణారెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. దేశం, ప్రజల సంక్షేమం పట్ల ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ఉన్న నాయకత్వ పటిమ, అంకితభావం అమోఘమైనవని కొనియాడారు. దేశాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు ఆయన చేస్తున్న నిరంతర కృషిని విద్యార్థులకు వివరించారు. ప్రధాని మోదీ చేపట్టిన అత్యంత విశిష్టమైన సంభాషణా కార్యక్రమాలలో 'మన్ కీ బాత్' ఒకటని ఆయన పేర్కొన్నారు. 2014 నుండి ప్రతి నెలా చివరి ఆదివారం నాడు ఈ కార్యక్రమం ద్వారా ప్రధాన మంత్రి దేశ ప్రజలతో నేరుగా మాట్లాడుతున్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల విజయగాథలు, అభివృద్ధి కార్యక్రమాలు, స్ఫూర్తిదాయకమైన ఆలోచనలను పంచుకుంటున్నారు అని గొటిక శివకృష్ణారెడ్డి, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు తెలిపారు. అలాగే దేశ పురోగతిని తెలుసుకునేందుకు మరియు సరికొత్త స్ఫూర్తిని పొందేందుకు విద్యార్థులందరూ ప్రతి నెలా క్రమం తప్పకుండా 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని వీక్షించాలని ఆయన కోరారు. ఈ వినూత్న కార్యక్రమంలో వసతి గృహ నిర్వాహకుడు అజ్మీర శివ లాల్, ముఖ్య నాయకులు పాటి వెంకట బాలాజీ, గోపి మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



# జిల్లేళ్ళగూడెం పంచాయతీలో ఘనంగా పల్స్ పోలియో ప్రారంభం

- పోలియో రహిత సమాజమే లక్ష్యం
- కూటమి నాయకులు కోటం లక్ష్మణరావు

**పోలవరం, జూన్ 28 (ప్రజా వీక్షణం):**

పోలవరం మండలం జిల్లేళ్ళగూడెం పంచాయతీ పరిధిలోని మెడికల్ సబ్ సెంటర్‌లో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. కూటమి నాయకులు కోటం లక్ష్మణరావు, సవలం బాలరాజు ముఖ్య అతిథులుగా హాజరై, చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేసి ఈ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కూటమి నాయకుడు కోటం లక్ష్మణరావు మాట్లాడుతూ... ఐదేళ్ల లోపు ఉన్న ప్రతి ఒక్క చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని తల్లులకు పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలను పోలియో రహితంగా మార్చేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న ఈ బృహత్తర నిర్ణయంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసీ బిడ్డలందరికీ చేరేలా పోలియో చుక్కల కార్యక్రమాన్ని నిర్వర్తిస్తున్న ఆరోగ్య శాఖ సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్ తరాల ఆరోగ్యం కోసమే ప్రభుత్వం ఈ పల్స్ పోలియోను నిర్వహిస్తోంది. ఏజెన్సీ ప్రాంతంలో ఏ ఒక్క చిన్నారి కూడా విడిచిపోకుండా పోలియో చుక్కలు అందించాలని కోటం లక్ష్మణరావు, తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం పోసమ్మ, ఎంఎల్హెచ్పి హెప్సీభ, ఆశా వర్కర్లు సీను కుమారి, వెంకటలక్ష్మి, స్థానిక కూటమి నాయకులు మరియు చిన్నారుల తల్లులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కన్నెపల్లి గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమం

**సిర్పూర్ కాగజ్ నగర్ ప్రతినిధి: జూన్ 28 (ప్రజావీ క్షణం న్యూస్ )**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా. కౌటాల మండలం కన్నెపల్లి గ్రామంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మోర్లె పార్వతి స్వయంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మోర్లె పార్వతి మాట్లాడుతూ, 5 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించి తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామంలోని అర్హులైన ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా ప్రత్యేక చర్యలు చేపట్టారు.




ప్రజావీక్షణం దినపత్రిక

# ఆరెగూడెం పల్స్ పోలియో సెంటర్‌ను సందర్శించిన స్టేట్ అబ్జర్వర్ డాక్టర్ పద్మావతి

(ప్రజా వీక్షణం) మోటకొండూరు, జూన్ 28,

మోటకొండూరు మండల పరిధిలోని ఆరెగూడెం పల్స్ పోలియో సెంటర్‌ను జాయింట్ డైరెక్టర్, రాష్ట్ర పల్స్ పోలియో కార్యక్రమ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ పద్మావతి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె బూత్ టాలీ షీట్, వ్యాక్సినేషన్ ప్రక్రియ, ఐస్ ప్యాక్స్ కండిషన్, వీవీఎం స్టేటస్‌ను క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా అధికారి సత్యనారాయణ, ఎడ్యుకేటర్, హెచ్ఈఓ శ్రీనివాస్, ఆశా కార్యకర్త స్వరాజ్యం తదితరులు పాల్గొన్నారు.



# పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ బోయిన వేణు

ఖమ్మం బ్యూరో (ప్రజా వీక్షణం) జూన్ 28

పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం రాయిగూడెం గ్రామంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ బోయిన వేణుహాజరై ప్రారంభించారు...5 సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు. ఈ కార్యక్రమంలో వార్డు నెంబర్లు కాలింగి వీరబాబు లక్క నాగరాజు మేకలబ్రహ్మం తీగ హనుమంతు డేగల సౌజన్య వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొని ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా చర్యలు చేపట్టారు.



# తెలంగాణలో విజయకేతనం ఎగురవేయాలి. ప్రజా పోరాటాలపై దృష్టి పెట్టాలి,

బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్.

శంషాబాద్ లో రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యాలయం ప్రారంభోత్సవ సభలో ప్రసంగించిన నితిన్ నవీన్, హాజరైన కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ముఖ్య నాయకుల హాజరు.

శంషాబాద్. జూన్ 28. (ప్రజా వీక్షణం)



రాబోయే శాసనసభ ఎన్నికల్లో తెలంగాణపై బిజెపి పథకాన్ని రెపరెపలాడించాలని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శంషాబాద్ పట్టణంలోని ఊట్ పల్లిలో నిర్మించిన భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా నూతన కార్యాలయ భవనాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. అనంతరం వేదిక పైకి విచ్చేసిన ఆయనకు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్రావు, పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, డీకే అరుణ, ఈటెల రాజేందర్, రఘునందన్ రావు, డి, అరవింద్, శాసనసభ్యులు శాలువా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సభలో నితిన్ నబిన్ ప్రసంగిస్తూ రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో కలిసికట్టుగా పని చేసి విజయం సాధించాలని సూచించారు. బిజెపి నాయకులు కార్యకర్తలు ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని సూచించారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగిన బిజెపి వరుస విజయాలు సాధిస్తుందని పక్షిమ బెంగాల్ లో గొప్ప విజయం సాధించామని అదే స్ఫూర్తితో తెలంగాణలో పనిచేసి బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని కార్యకర్తలకు సూచించారు . నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత ఆయన చేపడుతున్న సాహసోపేతమైన నిర్ణయాలతో దేశ ప్రజల మన్ననలు చురగొంటున్నారని ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ ముక్త భారత్ గా మార్చాలని పిలుపునిచ్చారు. భారతదేశంలో కేవలం రెండు పార్లమెంట్ స్థానాలు మాత్రమే బిజెపి గెలిచిన సమయంలోనే ఒక స్థానం తెలంగాణలోని వరంగల్ ది అని ఆయన గుర్తు చేశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో 50% పార్లమెంటు స్థానాలను ప్రజలు బిజెపికి కట్టబెట్టారని మరింత కష్టపడితే తెలంగాణలో అధికారంలోకి రావడం పెద్ద కష్టం కాదని నితిన్ నబిన్ పేర్కొన్నారు. తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఏ లక్ష్యంగా కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఆయన మరో ఎనిమిది జిల్లాల నూతన భవనాలను వర్చువల్ విధానంలో ప్రారంభించారు.

# ప్రభుత్వ ధాన్యం అక్రమ తరలింపు వ్యవహారంలో బాధ్యులపై ఇప్పటికే క్రిమినల్ చర్యలు తీసుకున్న జిల్లా యంత్రాంగం, శాఖా పరమైన కఠిన చర్యలు చేపట్టింది

(ప్రజా వీక్షణం) జిల్లా ప్రతినిధి జూన్ 28

కోనరావుపేట మండలం మల్కపేట గ్రామంలో ఐకేపీ సెంటర్ బుక్ కీపర్‌గా పనిచేస్తున్న జంగిటి శ్రీనివాస్‌తో పాటు, సంబంధిత ఐకేపీ వీఓఏ పి.పర్శరాములు ను ఉద్యోగం నుండి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఐకేపీ సీసీ ఎా.శ్రీదేవిని సస్పెండ్ చేశారు.అదేవిధంగా రుద్రంగి గ్రామంలో డీసీఎంఎస్ కొనుగోలు కేంద్రం నిర్వాహకుడు గడ్డం స్వామి, బద్దెనపల్లి గ్రామంలోని పీఏసీఎస్ నిర్వాహకుడు గాజుల నవీన్‌ను కూడా ఉద్యోగం నుండి తొలగించారు.జిల్లా పౌర సరఫరాల శాఖలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు రాజశేఖర్ మరియు వేణులను విధుల నుండి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.కోనరావుపేట మండల ఏపీఎం,ా. రాజేశం మరియు సిరిసిల్ల పీఏసీఎస్ సెక్రటరీ బి. నరేష్‌ను సస్పెండ్ చేశారు.అదేవిధంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పర్యవేక్షణ లోపం కారణంగా జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి, మేనేజర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మరియు జిల్లా సహకార అధికారికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఆదిత్య లారీ ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్‌కు కూడా నోటీసులు జారీ చేసి, బ్లాక్ లిస్టు లో పెట్టడం జరిగింది. మానాల గ్రామంలోని గడ్డం స్వామి అలియాస్ గడ్డం నర్సారెడ్డి కి చెందిన అగ్రోస్ రైతు సేవా కేంద్రం యొక్క ఫర్టిలైజర్ & సీడ్ లైసెన్సులను రద్దు చేశారు. మల్లికార్జున రైస్ మిల్, వేములవాడ యొక్క పారిశ్రామిక లైసెన్స్ రద్దు కు సంబంధించి నోటిసులు జారీ చేసారు. రెవిన్యూ డివిజనల్ అధికారి, సిరిసిల్ల నేతృత్వం లోని కమిటి విచారణ ఆధారంగా తదుపరి చర్యల నిమిత్తం నివేదికను పౌర సరఫరాల శాఖ ఉన్నతాదికారులకు పంపించటం జరుగుతుంది. అలాగే ధాన్యం దారి మళ్లింపు అంశంపై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ గారి పూర్తి స్తాయి విచారణ నివేదిక అందిన వెంటనే, సంబంధిత బాధ్యులపై మరిన్ని కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్పష్టం చేశారు.



# ప్రైవేట్ స్కూళ్లు, ప్రీ-స్కూళ్లలో పిల్లల భద్రతపై ప్రభుత్వానికి విజ్ఞప్తి

అమీన్‌పూర్ / (ప్రజా వీక్షణం)



తెలంగాణలో ఉన్న ప్రైవేట్ స్కూళ్లు, ప్రీ-స్కూళ్లు, చిన్నారుల విద్యా కేంద్రాల్లో పిల్లలకు సురక్షితమైన వాతావరణం ఉందా? వాటికి ప్రభుత్వ అనుమతులు ఉన్నాయా? భవనం సురక్షితంగా ఉందా? అగ్నిప్రమాదాల నుంచి రక్షించే ఏర్పాట్లు ఉన్నాయా? తాగునీరు, మరుగుదొడ్లు, పరిశుభ్రత వంటి కనీస సౌకర్యాలు ఉన్నాయా? అనే విషయాలను ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా పరిశీలించాలని అడ్వకేట్ వి. రవికృష్ణ రాష్ట్ర ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులను కోరారు.ఈ మేరకు ఆయన ప్రజా ప్రయోజన ప్రాతినిధ్యాన్ని (పిటిషన్) ప్రభుత్వానికి సమర్పించారు.ప్రతి చిన్నారికి సురక్షితమైన వాతావరణంలో చదువుకునే హక్కు ఉందని, పిల్లల ప్రాణాలు, భద్రతను కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. దేశంలోని కొన్ని ప్రాంతాల్లో స్కూళ్లు, కోచింగ్ సెంటర్లలో జరిగిన అగ్నిప్రమాదాల్లో పలువురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయిన ఘటనలను గుర్తు చేస్తూ, అలాంటి విషాదాలు తెలంగాణలో జరగకుండా ప్రభుత్వం ముందుగానే జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్ స్కూళ్లు, ప్రీ-స్కూళ్లలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని, ప్రభుత్వ గుర్తింపు పొందిన విద్యాసంస్థల జాబితాను జిల్లా వారీగా ప్రజలకు అందుబాటులో ఉంచాలని, అవసరమైన భద్రతా నిబంధనలు తప్పనిసరిగా అమలు అయ్యేలా చూడాలని, నిబంధనలు పాటించని సంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ ప్రజా ప్రయోజన ప్రాతినిధ్యాన్ని ముఖ్యమంత్రి కార్యాలయం, ప్రధాన కార్యదర్శి, పాఠశాల విద్యాశాఖ, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పంచాయతీరాజ్ శాఖ, ఫైర్ సర్వీసెస్, ఆరోగ్య శాఖ, తెలంగాణ స్టేట్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్, సమగ్ర శిక్ష మరియు ఇతర సంబంధిత అధికారులకు పంపినట్లు తెలిపారు.

# పోలియో చుక్కలు కార్యక్రమాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

(ప్రజా వీక్షణం) చండూరు మండలం జూన్ 28

నల్గొండ జిల్లా చండూరు మున్సిపాలిటీ లోని ఏడవ వార్డులో పోలియో చుక్కలు కార్యక్రమాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు.ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించడం తప్పనిసరి అని తెలియజేస్తూ పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏడవ వార్డు కౌన్సిలర్ కోడి సుష్మా వెంకన్న పాల్గొని మాట్లాడుతూ పోలియో రహిత సమాజాన్ని నిర్మించడంలో మనమందరం భాగస్వాములు కావడంలో ఐదు సంవత్సరముల లోపు పిల్లలకు తప్పనిసరిగా రెండు పోలియో చుక్కలు వేయించాలని వార్డులోని ప్రతి ఇంటికి తిరిగి పిల్లల ఆరోగ్యం మన అందరి బాధ్యత అని గుర్తు చేస్తూ పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కోడి వెంకన్న,కో ఆప్షన్ సభ్యులు కల్లెట్ల చంద్రకళ మారయ్య,మోగుదాల సత్తెమ్మ, ఖలీల్, షరీఫ్, మోగుదాల వెంకన్న, స్థానిక పి హెచ్ సి డాక్టర్ మాస రాజు, ఏఎన్ఎం సౌజన్య,ఆశ వర్కర్ జ్యోతి,చేనగాని కిరణ్, మోబిన్ పాషా,ఫిరోజ్, రఫీ, నవీన్,రాము తదితరులు పాల్గొన్నారు.



# పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్

ఖమ్మం బ్యూరో (ప్రజా వీక్షణం) జూన్ 28

ఈ గ్రామ సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న హెల్త్ సెంటర్ నందు మరియు బొడ్రా సెంటర్ నందు పల్స్ పోలియో కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో 0-5 ఐదు సంవత్సరాలు పిల్లలకు పల్సపోలియో చుక్కలను ఏయడం జరిగింది, ఈ కార్యక్రమంలో హెల్త్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు



# పల్స్ పోలియో కార్యక్రమంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన సర్పంచ్ ముత్త సంజన మహేష్

(ప్రజా వీక్షణం) జిల్లా ప్రతినిధి జూన్ 28

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం చంద్రగిరి గ్రామ పరిధిలోని చంద్రగిరి, తెట్టేకుంట పాఠశాలల్లో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ ముత్త సంజన మహేష్ చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పుట్టిన చిన్నారుల నుంచి 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం ద్వారా పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చని, పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# పోలీసులు మీకోసం

- ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటాం
- సైబర్ నేరలపట్ల అప్రమత్తం గా ఉండాలి- మద్యం సేవించి వాహనాలు నడుపొద్దు
- ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలి





**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో :- (ప్రజా వీక్షణం)**

సైబర్ నేరాల పట్ల అవగాహన సదస్సు కార్యక్రమం బజార్ హతన్నూర్ మండలం వార్త మన్నూర్ గ్రామమలో నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా బోథ్ సర్సిల్ ఇన్స్పెక్టర్ గురుస్వామి, బజార్ హతన్నూర్ ఎస్ ఐ రమేష్ అవగాహనా సదస్సు నిర్వహించారు వారు మాట్లాడుతూ ముఖ్యంగా ఈమధ్య నకిలీ వెబ్సైట్లు, సోషల్ మీడియాలో వచ్చే లింకుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, వ్యక్తిగత మరియు బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని, హెల్మెట్ పట్ల అవగాహనా, మద్యం సేవించి వాహనాలు నడపరాదు రోడ్డు ప్రమాదం లో యువత చాలా మంది ప్రమాదలకు గురవుతున్నారు సూచిస్తున్నారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు డయల్ చేయాలని కూడా తెలియజేశారు. సైబర్ నేరాల పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలి. ముఖ్యంగా, బలమైన పాస్‌వర్డ్‌లను ఉపయోగించడం, వాటిని ఎప్పటికప్పుడు మార్చడం ముఖ్యం. అలాగే, అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే ఈమెయిళ్ళు, సందేశాల్లోని లింక్‌లను నమ్మకండి. మీ వ్యక్తిగత మరియు బ్యాంకింగ్ వివరాలను ఎట్టిపరిస్థితుల్లోనూ పంచుకోవద్దు. సైబర్ నేరాలకు గురైనట్లు తెలిస్తే, వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలనీ వారు అన్నారు.. వారితో పాటు సర్పంచ్ సిడం ప్రభాకర్, ఉపసర్పంచ్ దేవర్ల శ్రీకాంత్, మాజీ సర్పంచ్ కుర్మా నరమ్మా లక్ష్మణ్,గ్రామస్థులు, పోలీసు సిబ్బంది శ్రీధర్, సుంగు తదితరాలు పాల్గొన్నారు.



# జయగిరి శివార్లలో పేకాట స్థావరంపై పోలీసుల దాడి

- ఐదుగురు అరెస్ట్
- నగదు, మొబైల్ ఫోన్లు, బైక్‌లు స్వాధీనం

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 28 (ప్రజా వీక్షణం న్యూస్)**

హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని జయగిరి గ్రామ శివార్లలో బహిరంగ ప్రదేశం లో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను పోలీసులు ఆదివారం సాయంత్రం ఆకస్మికంగా దాడి చేసి అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుంచి రూ.6,980 నగదు, ఐదు మొబైల్ ఫోన్లు, రెండు మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ అయిన వారిలో కుమార్ (41), రాజ్‌కుమార్ (31), సంపత్ (39), సుభాష్ గౌడ్ (51), రాజ్‌కుమార్ (52) ఉన్నట్లు పోలీసులు తెలిపా రు. నిందితులపై కేసు నమో దు చేసి తదుపరి చట్టపరమై న చర్యలు చేపట్టినట్లు హస న్‌పర్తి పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఎ. మహేందర్ తెలిపారు. సమా జంలో శాంతిభద్రతలకు భంగం కలిగించే జూద కార్య కలాపాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని ఆయన హెచ్చరించారు.

# ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలి

- తెదేపా రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గొర్రెల శ్రీధర్

**తాడేపల్లిగూడెం ప్రతినిధి, జూన్ 28 (ప్రజా వీక్షణం)**




ఐదేళ్లలోపు చిన్నారులందరికి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని తెదేపా రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గొర్రెల శ్రీధర్ సూచించారు. స్థానిక 17వ వార్డులోని విశ్వదుర్గేశ్వరి పేటలో ఉన్నటువంటి.. శ్రీ గొర్రెల లక్ష్మీనారాయణ ప్రాథమిక పాఠశాలలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గొర్రెల శ్రీధర్ చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారుల నిండు జీవితానికి రెండు చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. పోలియో రహితంగా దేశాన్ని తీర్చిదిద్దటమే ధ్యేయంగా ప్రభుత్వం పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని చెప్పారు. ఐదేళ్లలోపు పిల్లలకు ప్రతి ఒక్కరికి పోలియో చుక్కలు వేయించి భావితరాల భవిష్యత్తుకు నాంది పలకాలని వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పాల గణేష్, హెల్త్ సూపర్వైజర్ ప్రసాద్, అంగన్వాడీ టీచర్స్ పి. పుష్ప, ఏ. గౌరీ పార్వతి, ఏఎన్ఎం సూర్యచంద్ర, ఆషా వర్కర్ కృష్ణవేణి, మెప్మా క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను కాపాడాల్సిన అధికారులే కాలయములైతే ఎలా..?

- ఎల్లాపూర్ చేపల ఫారం భూములపై సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వ భూములను పరిరక్షించాలి
- సామాజిక ఉద్యమకారుడు రేణుకుంట్ల దుర్గాప్రసాద్ మాదిగ

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 28 (ప్రజా వీక్షణం న్యూస్)**

హసన్‌పర్తి మండలంలోని 65వ డివిజన్ ఎల్లాపూర్ గ్రామంలో ప్రభుత్వానికి చెందిన చేపల ఫారం భూ ములపై జరిగినట్లు తాను ఆరోపిస్తున్న అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వ భూములను పరి రక్షించాలని సామాజిక ఉద్యమకారుడు రేణుకుంట్ల దుర్గాప్రసాద్ మాదిగ డిమాం డ్ చేశారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం, ఎల్లాపూర్ గ్రామపంచాయతీగా ఉన్న సమయంలో సర్వే నంబర్ 246కు సంబంధించిన భూమిని చకిలం రాజలింగం 1954–55లో కొనుగోలు చేసి నట్లు ఆర్టీఐ ద్వారా సమాచా రం లభించిందన్నారు. గ్రామా భివృద్ధి కోసం కొంత భూమిని దానం చేశారని, 1973లో ఇందిరా కాలనీతో పాటు చేప ల ఉత్పత్తి కేంద్రాన్ని అప్పటి కేంద్ర పరిశ్రమల మంత్రి సుబ్ర హ్మణ్యం ప్రారంభించారని పేర్కొన్నారు. గ్రామపంచాయ తీ ఆధీనంలో ఉన్న చేపల ఫారం భూములను కొందరు ఆక్రమించారని, సంబంధిత రికార్డులు




కూడా లేకుండా చేశారని ఆరోపించారు. ఈ విషయమై సంబంధిత శాఖ ల నుంచి సమాచారం కోర గా, చేపల కేంద్రానికి సంబం ధించిన పూర్తి వివరాలు అందుబాటులో లేవని లిఖి తపూర్వకంగా తెలిపారని అన్నారు. ఈ అంశంపై పలు ప్రభుత్వ కార్యాలయాలకు వినతిపత్రాలు సమర్పించిన ప్పటికీ సమస్యకు పరిష్కా రం లభించలేదన్నారు. వర్ధ న్నపేట



ఎమ్మెల్యే గ్రామస్తుల కు భూములను కాపాడుతా మని హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్య లు కనిపించలేదని పేర్కొన్నా రు. ఆర్టీఐ ద్వారా అందిన వివరాల ప్రకారం, గ్రామ పంచాయతీ చేపల ఫారం భూమిగా ఉన్న ప్రాంతంలో 1975–76 కాలంలో కొందరి పేర్లపై పట్టాదారులుగా నమో దు చేసినట్లు సమాచారం ఉందన్నారు. అలాగే 1974 లో కౌలు ఒప్పంద పత్రాలు సమర్పించారని, అయితే భూమి కొనుగోలు చేసినట్ల యితే పట్టాదారు పాస్‌బుక్ లు ఎందుకు లేవో అధికారు లు స్పష్టం చేయాలని ప్రశ్నిం చారు. అలాగే, 2022లో జీపీఏ నమోదుకు సంబంధిం చి ఇప్పటికే మరణించిన వ్యక్తుల పేర్లతో పత్రాలు రూపొందించారని, ఈ అంశంపై సమగ్ర విచారణ జరిపి దొంగ పత్రాలు సృష్టిం చిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూముల ను పరిరక్షించాల్సిన అధికా రులే నిర్లక్ష్యం వహిస్తే ప్రజా ఆస్తులు ప్రమాదంలో పడతా యని ఆవేదన వ్యక్తం చేశారు నిజాయితీ గల అధికారులు జోక్యం చేసుకుని ప్రభుత్వ భూములను కాపాడాలని,ఈ వ్యవహారంపై సమగ్ర దర్యా ప్తు నిర్వహించాలని కోరారు.

# గుండ్ల సింగారంలో ఇళ్ల కూల్చివేతను ఖండించిన గ్రామీణ పేదల సంఘం

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 28 (ప్రజా వీక్షణం న్యూస్)**

గుండ్ల సింగారంలో సుమారు 360 మంది పేదల ఇళ్లను ముందస్తు నోటీసులు, విచా రణ లేకుండా అధికారులు కూల్చివేయడం అమానుష చర్య అని గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర ప్రధాన కార్య దర్శి గన్నబోయిన వెంకటాద్రి ఖండించారు. ఇళ్లను కోల్పో యిన బాధితులకు వెంటనే ఇంటి స్థలాలు కేటాయించి ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే భూస్వాముల అక్రమ ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ భూములను పేదలకు పంపి ణీ చేసి, పేదల స్వాధీనంలో ఉన్న ప్రభుత్వ భూములకు పట్టాలు ఇవ్వాలని కోరారు.

# తెలంగాణ ముద్దుబిడ్డ పి.వి. నరసింహారావుకు ఘన నివాళులు

**ఖమ్మం, బ్యూరో (ప్రజా వీక్షణం) జూన్ 28:**

తెలంగాణ ముద్దుబిడ్డ, బహుభాషా కోవిదుడు, భారత మాజీ ప్రధానమంత్రి పి.వి. నరసింహారావు 105వ జయంతి సందర్భంగా ఖమ్మం ఆర్ & బీ గెస్ట్ హౌస్ వద్ద ఏర్పాటు చేసిన పి.వి. విగ్రహానికి నివాళులర్పించే కార్యక్రమం ఖమ్మం అర్బన్ డిసిసి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దీపక్ చౌదరి మాట్లాడుతూ, దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్ర సంక్షోభంలో ఉన్న సమయంలో బంగారాన్ని కుదువ పెట్టి దేశాన్ని నడిపించాల్సిన పరిస్థితి ఏర్పడిందని గుర్తుచేశారు. అలాంటి క్లిష్ట పరిస్థితుల్లో తన అసాధారణ మేధస్సుతో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టి, మైనార్టీ ప్రభుత్వాన్ని ఐదేళ్ల పాటు సమర్థవంతంగా నడిపి దేశ ప్రజల ప్రశంసలు పొందిన ధీరోదాత్త నాయకుడు పి.వి. నరసింహారావునని కొనియాడారు.నేడు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారతదేశం మూడో స్థానానికి చేరువ కావడానికి పునాది నాడు పి.వి. వేసిన ఆర్థిక సంస్కరణలేనని పేర్కొన్నారు. అలాగే విద్య, వైద్య రంగాల్లో ప్రపంచ దేశాలు భారతదేశం వైపు చూడటానికి కారణం కూడా పి.వి. నాటిన అభివృద్ధి విత్తనాలేనని వివరించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ వై. హనుమంతరావు, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ ఖాదర్ బాబా, డీసీసీ ఖమ్మం కార్పొరేషన్ ఉపాధ్యక్షులు మరియు బ్రాహ్మణ సంఘ నాయకులు కోసూరి ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు వడ్డెబోయిన నరసింహారావు, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, తోట వీరభద్రం, మందడపు మనోహర్, పాలకుర్తి నాగేశ్వరరావు, ఐఎన్‌టీయూసీ అధ్యక్షులు నరాల నరేష్, మోహన్ నాయుడు, ఓబీసీ సెల్ ఛైర్మన్ బాణాల లక్ష్మణ్, బ్రాహ్మణ సంఘ నాయకులు పలివెల సుబ్బారావు, చకిలం జనార్ధన్ రావు, గెంటేల శ్రీనివాసరావు, విన్నకోట సంతోష్, కొలిపాక అన్నపూర్ణ, ఏడునూతల ప్రభాకర్, ముజీబ్, ప్రధాన కార్యదర్శి బడే సాహెబ్, కార్యదర్శులు కల్వల శ్రీనివాస్, కోనేటి నారాయణ, పత్తికొండ శ్రీనివాసరావు, సంపటం శ్రీనివాసరావు, దామ స్వరూప్, గొడవర్తి శ్రీనివాసరావు, దారుమళ్ళ భాస్కరరావు, దేవర వెంకన్న, ఉపేందర్, జోగు పత్తి, ఎలగొండ శ్రీను, తోళ్ల రాకేష్ తదితరులు పాల్గొన్నారు





# భీమారంలో ఘనంగా పల్స్ పోలియో కార్యక్రమం

- చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన విక్టరీ బాబు, ఆకుల కుమార్

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 28 (ప్రజా వీక్షణం న్యూస్)**

జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా భీమారం మెయిన్ రోడ్డులో ఏర్పాటు చేసిన పోలియో చుక్కల కేంద్రంలో సంగాల విక్టరీ బాబు, ఆకుల కుమార్ పాల్గొని ఐదేళ్లలోపు చిన్నా రులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జననం నుంచి ఐదేళ్లలోపు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయిం చాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. పోలియో రహిత భారతదేశ నిర్మాణా నికి ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం అత్యంత ముఖ్యమని తెలి పారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు సరోజ, సువర్ణ, మెడికల్ షాప్ యజమాని గట్టు హేమచంద్రతో పాటు వైద్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ప్రజాప్రతినిధు లు పాల్గొన్నారు.



# పల్స్ పోలియో తొలి రోజు 96 శాతం లక్ష్యం పూర్తి

- 81,139 మంది చిన్నారులకు పోలియో చుక్కలు
- మిగిలిన వారికి ఇంటింటికీ వెళ్లి వ్యాక్సిన్ అందజేస్తాం
- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.డి. రామ్ కుమార్

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 28 (ప్రజా వీక్షణం న్యూస్)**

జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం తొలి రోజు హనుమకొండ జిల్లాలో విజయవంతంగా నిర్వహించి నట్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.డి. రామ్ కుమార్ తెలిపారు. జిల్లాలో 0 నుంచి 5 సంవత్సరాల వయస్సు గల 84,301 మంది చిన్నారు లకు పోలియో చుక్కలు వేయాలనే లక్ష్యంతోఏర్పాటు చేసిన పోలియో బూత్‌లు, ట్రాన్సిట్ పాయింట్లు,మొబైల్ బృందాల ద్వారా 81,139 మంది చిన్నారులకు (96 శాతం) పోలియో చుక్కలు అందించినట్లు వెల్లడించారు. మొదటి రోజు పోలియో చుక్కలు తీసుకోలేని మిగిలి న చిన్నారులను గుర్తించి జూన్ 29, 30 తేదీల్లో ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. జిల్లాలోని ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో వ్యాక్సిన్ అందేలా ప్రత్యేక చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. తల్లిదండ్రులు ఆరోగ్య శాఖ సిబ్బందికి సహకరించి తమ చిన్నారుల కు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని డాక్టర్ ఎస్.డి. రామ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

# రూ.15 లక్షలతో సీసీ రోడ్డు, సీసీ డ్రెయిన్ నిర్మాణ పనులకు మేయర్ కొలగాని శ్రీనివాస్ శంకుస్థాపన

**కరీంనగర్ (ప్రజా వీక్షణం)**

కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా నగరంలోని 31వ డివిజన్ కాన్పూర్ దుర్గమ్మ గడ్డరోడ్ నెం.11 వద్ద రూ.15 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు సీసీ డ్రెయిన్ నిర్మాణ పనులకు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, నగరంలోని ప్రతి డివిజన్‌లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి నగరపాలక సంస్థ ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజలకు మెరుగైన రహదారులు, డ్రైనేజీ సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులను వేగవంతంగా చేపడుతున్నామని తెలిపారు. నిర్ణీత గడువులోనే పనులను నాణ్యతతో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు 31వ డివిజన్ కార్పొరేటర్ ముఖద్దర్ హుస్సేన్ మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.



# 26వ డివిజన్‌లో మంచినీటి పైపుల లీకేజీల మరమ్మత్తు పనులు

- అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యవేక్షించిన కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్

**కరీంనగర్ (ప్రజా వీక్షణం)**

26వ డివిజన్ పరిధిలో మంచినీటి పైపులైన్‌లో ఏర్పడిన లీకేజీల మరమ్మత్తు పనులను స్థానిక కార్పొరేటర్, కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ దగ్గరుండి చేయిస్తున్నారు.మున్సిపల్ ఇంజనీర్ ఐఎ.జు వెంకటేశ్వర్లు, ఫిటర్ సాజిద్, లైన్‌మెన్ లక్ష్మణ్‌లతో కలిసి కార్పొరేటర్ లీకేజీ ప్రాంతాలను పరిశీలించి, మరమ్మత్తు పనులను వేగవంతం చేయాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ సందర్భంగా వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ, డివిజన్ ప్రజలకు మంచినీటి ఇబ్బందులు లేకుండా చూడడమే తమ ప్రథమ కర్తవ్యమని అన్నారు. లీకేజీల వల్ల నీరు వృథా కావడంతో పాటు సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందని, యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు పూర్తి చేసి సక్రమంగా నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలు కూడా ఎక్కడైనా లీకేజీలు గమనిస్తే వెంటనే తమ దృష్టికి గానీ, మున్సిపల్ సిబ్బంది దృష్టికి గానీ తీసుకురావాలని కోరారు.




# కుందేళ్ళ వెంకటి కుటుంబాన్ని పరామర్శించిన సిపిఐ నేత,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి

**కరీంనగర్ (ప్రజా వీక్షణం)**

బొమ్మనపల్లి గ్రామానికి చెందిన కుందేళ్ళ వెంకటి తన తుది శ్వాస విడిచే వరకు సిపిఐ పార్టీలో కొనసాగారని ఆయన మృతి సిపిఐకి వారి కుటుంబానికి తీరని లోటని సిపిఐ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు.ఆదివారం సిపిఐ నేతలతో కలిసి వెంకటరెడ్డి కుందేళ్ళ వెంకటి కుటుంబాన్ని పరామర్శించి వెంకటి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటి చిన్నతనం నుండే భారత కమ్యూనిస్టు పార్టీ లో చేరారని,పార్టీ పట్ల అంకిత భావంతో ఉండేవాడని ఎవరెన్ని పార్టీలు మారినా ఆయన మాత్రం చివరి శ్వాస విడిచే వరకు ఎర్రజెండాను వీడలేదని,ప్రజా సమస్యలపై సిపిఐ నిర్వహించే కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవాడని,పార్టీ బలోపేతం కోసం గ్రామంలో కృషి చేశాడని అలాంటి క్రమశిక్షణ కలిగిన వెంకటి మృతి చెందడం అత్యంత బాధాకరమని వారి కుటుంబానికి సిపిఐ అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు వెంకటరెడ్డి ధైర్యం చెప్పారు.కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న వెంకటి కి ముగ్గురు కుమార్తెలు,ఒక కుమారుడు ఉన్నారని వారు ఇంకా చదువుకుంటున్నారని, వారు నివసిస్తున్న ఇల్లు కూడా శిథిలావస్థలో ఉందని,వారికి ఇల్లు మంజూరు చేయాలని ప్రభుత్వం వారిని ఆదుకోవాలని వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందె స్వామి, మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, జిల్లా కార్యవర్గ,కౌన్సిల్ సభ్యులు బోయిని అశోక్, గూడెం లక్ష్మి, కసిరెడ్డి సురేందర్



రెడ్డి, అందె చిన్న స్వామి, బూడిద సదాశివ, సిపిఐ,గ్రామ కార్యదర్శి అందె సంపత్,సీతారాంపూర్ మాజీ సర్పంచ్ గోలీ బాపురెడ్డి, శ్రీసిపిఐ సీనియర్ నాయకులు బండారుపెల్లి తిరుపతి,తాళ్ళపెల్లి చంద్రయ్య,ఎలగందుల రాజు, గందె కొమురయ్య, గంట వెంకటేష్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న పులి రజినీకాంత్

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 28 (ప్రజా వీక్షణం న్యూస్)**

10వ డివిజన్ మచిలీబజార్ లో నిర్వహించిన పల్స్ పోలి యో కార్యక్రమంలో బీఆర్ ఎస్ పార్టీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ పులి రజినీకాంత్ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడు తూ, "నిండు జీవితానికి రెండు చుక్కలు" అనే నినా దంతో 0 నుంచి 5 ఏళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయిం చాలని తల్లిదండ్రులకువిజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అంగ న్వాడీ టీచర్ సుష్మ, ఆశా వర్కర్ నవ్య, నర్సింగ్ విద్యా ర్థులు, బీఆర్ఎస్ నాయకు లు పాల్గొన్నారు.



# పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న వైద్యుల అంజన్ కుమార్

- 26వ డివిజన్‌లో చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేసిన కార్పొరేటర్

**కరీంనగర్ (ప్రజా వీక్షణం)**

పల్స్ పోలియో కార్యక్రమం సందర్భంగా 26వ డివిజన్ కార్పొరేటర్, కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ స్థానిక సుభాష్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో , టీఎన్ఆర్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాలను సందర్శించారు.ఈ సందర్భంగా వైద్యుల అంజన్ కుమార్ స్వయంగా చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. 0–5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, ఆరోగ్య సిబ్బందికి సహకరించాలని కోరారు. ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కాంగ్రెస్ పార్టీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఆరోగ్య సిబ్బంది, స్థానిక కాంగ్రెస్ నాయకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని వీక్షించిన నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

**కరీంనగర్ (ప్రజా వీక్షణం)**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహించిన 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని కరీంనగర్ నగరంలోని 23వ డివిజన్ సీతారాంపూర్ లో నగర మేయర్ లికొలగాని శ్రీనివాస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వీక్షించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మన్ కీ బాత్ ద్వారా దేశ ప్రజల్లో సామాజిక బాధ్యత, సేవా భావం, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, యువత భాగస్వామ్యం వంటి అంశాలపై నిరంతరం చైతన్యం కల్పిస్తున్నారని పేర్కొన్నారు. దేశాభివృద్ధిలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని ప్రధాని ఇచ్చే సందేశాలు అందరికీ స్ఫూర్తిదాయకంగా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాదం శివరాజ్ 23వ డివిజన్ బూత్ అధ్యక్షులు (దీూాలు), బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న నగర మేయర్ కొలగాని శ్రీనివాస్


**కరీంనగర్ (ప్రజా వీక్షణం)**

కరీంనగర్ జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో నిర్వహించిన జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, 0 నుండి 5 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం ద్వారా పోలియో రహిత భారతదేశ నిర్మాణంలో ప్రతి తల్లిదండ్రులు భాగస్వాములు కావాలని కోరారు. ఒక్క చిన్నారిని కూడా మిస్ కాకుండా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వై సునీల్ రావు ,డీఎంహెచ్ఓ డాక్టర్ శ్రీరామ్ , అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ సుధ , జిల్లా ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్, వైద్య అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.అనంతరం నగరంలోని 2వ డివిజన్ తీగలగుట్టపల్లి బస్తీ దవాఖానలోలి నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ లావణ్య, ఏఎన్ఎం స్వర్ణలత, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# లైఫ్ కేర్ ఫార్మసీని ప్రారంభించిన : గడీల శ్రీకాంత్ గౌడ్

**పటాన్చెరు / (ప్రజా వీక్షణం)**



ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలో సోదరుడు శ్రీకాంత్ నూతనంగా ఏర్పాటు చేసిన "లైఫ్ కేర్" ఫార్మసీని ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన పటాన్ చెరు మండల ఇంచార్జ్ మాజీ జెడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్ మరియు ఇస్నాపూర్ మున్సిపల్ కౌన్సిలర్ మచ్చ కిషోర్ రెడ్డి ,కో ఆప్షన్ సభ్యుడు బాబా నిజాముద్దీన్.ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ లైఫ్ కేర్ ఫార్మసీ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఆర్.కే యువసేన సభ్యులు సాయి కుమార్,దీపక్ గౌడ్,షకీల్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావీక్షణం దినపత్రిక

SPORTS/ BUSINESS

29 సోమవారం, జూన్ 2026

www.prajaveekshanam.in



# మహిళల టీ20 ప్రపంచకప్: ఆసీస్‌తో డూ ఆర్ డై మ్యాచ్.. టాస్ గెలిచిన భారత్

**మహిళల టీ20 ప్రపంచకప్‌లో ఆస్ట్రేలియాతో భారత్ కీలక మ్యాచ్**
**టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్**
**ఈ మ్యాచ్ గెలిస్తేనే టీమిండియాకు సెమీస్ బెర్తు**
**ఓటమి పాలైతే టోర్నీ నుంచి నేరుగా నిష్క్రమణ**


భారత జట్టులోకి క్రాంతి గౌడ్.. ఆస్ట్రేలియా జట్టులోకి ఫీబీ లిచ్‌ఫీల్డ్ మహిళల టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా ఆస్ట్రేలియాతో అత్యంత కీలకమైన చివరి గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లో భారత జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. లండన్‌లోని ప్రఖ్యాత లార్డ్స్ క్రికెట్ గ్రౌండ్‌లో ఆదివారం జరుగుతున్న ఈ మ్యాచ్‌లో గెలిస్తేనే టీమిండియా సెమీఫైనల్ ఆశలు సజీవంగా ఉంటాయి. ఈ టోర్నీలో ఇప్పటివరకు ఆడిన నాలుగు మ్యాచ్‌లలోనూ గెలిచిన ఆస్ట్రేలియా, అద్భుతమైన నెట్ రన్‌రేట్‌తో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉంది. ఆ జట్టు సెమీస్ బెర్తు దాదాపు ఖరారైనట్లే. అయితే, హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోని భారత జట్టు పరిస్థితి ఇందుకు పూర్తి భిన్నంగా ఉంది. ఈ మ్యాచ్‌లో విజయం సాధిస్తేనే సెమీఫైనల్స్‌కు అర్హత సాధిస్తుంది. ఓటమి పాలైతే టోర్నీ నుంచి నిష్క్రమించాల్సి ఉంటుంది. కాగితంపై ఆస్ట్రేలియా ఫేవరెట్‌గా కనిపిస్తున్నప్పటికీ, ఇటీవలి కాలంలో ఆ జట్టుపై భారత్‌కు మంచి రికార్డు ఉంది. గత ఏడాది వన్డే ప్రపంచకప్‌లో ఆసీస్‌ను నాకౌట్ చేయడం, వారి గడ్డపైనే టీ20 సిరీస్ గెలవడం వంటి విజయాలు భారత జట్టు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతున్నాయి. టాస్ గెలిచిన అనంతరం భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ మాట్లాడుతూ, "ఇది మాకు చాలా ముఖ్యమైన గేమ్. అందుకే స్వేచ్ఛగా బ్యాటింగ్ చేయాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నాం. జట్టులో ఒక మార్పు చేశాం. నందిని శర్మ స్థానంలో క్రాంతి గౌడ్ తిరిగి జట్టులోకి వచ్చింది. ఈ పిచ్‌పై ఆమె రాణించగలదు" అని తెలిపింది. మరోవైపు, ఆస్ట్రేలియా కెప్టెన్ సోఫీ మోలినెక్స్ మాట్లాడుతూ తాము కూడా బౌలింగ్ చేయాలనే అనుకున్నామని చెప్పింది. ఈ మ్యాచ్ కోసం భారత తుది జట్టులో క్రాంతి గౌడ్, ఆసీస్ జట్టులో ఫీబీ లిచ్‌ఫీల్డ్ చోటు దక్కించుకున్నారు.

# ఐర్లాండ్‌తో రెండో టీ20... తప్పక నెగ్గాల్సిన పోరులో టాస్ గెలిచిన భారత్

**బెల్ ఫాస్ట్‌లో భారత్-ఐర్లాండ్ రెండో టీ20**
**మొదట బౌలింగ్ చేయాలని నిర్ణయించిన కెప్టెన్ శ్రేయస్ అయ్యర్**
**సూర్యాన్ష్ షెడ్గే, ప్రిన్స్ యాదవ్ భారత జట్టులో అరంగేట్రం**
**ఈ మ్యాచ్ గెలిచి సిరీస్ సమం చేయాలని చూస్తున్న టీమిండియా**
**ఎలాంటి మార్పులు లేకుండా బరిలోకి ఐర్లాండ్**

ఐర్లాండ్‌తో రెండు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో కీలకమైన రెండో మ్యాచ్‌లో భారత జట్టు టాస్ గెలిచింది. బెల్ ఫాస్ట్‌లోని సివిల్ సర్వీస్ క్రికెట్ క్లబ్ మైదానంలో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ మొదట బౌలింగ్ ఎంచుకున్నాడు. తొలి మ్యాచ్‌లో అనూహ్యంగా ఓటమి పాలైన టీమిండియాకు, సిరీస్‌ను సమం చేయాలంటే ఈ మ్యాచ్‌లో విజయం తప్పనిసరి. ఈ నేపథ్యంలో భారత జట్టు రెండు మార్పులతో బరిలోకి దిగుతోంది. యువ ఆటగాళ్లు సూర్యాన్ష్ షెడ్గే, ప్రిన్స్ యాదవ్‌లకు ఈ మ్యాచ్ ద్వారా అంతర్జాతీయ టీ20ల్లోకి అరంగేట్రం చేసే అవకాశం లభించింది. వాషింగ్టన్ సుందర్, ప్రసిద్ధ్ కృష్ణ స్థానంలో వీరిని జట్టులోకి తీసుకున్నారు. మరోవైపు, తొలి మ్యాచ్‌లో గెలిచిన ఉత్సాహంలో ఉన్న ఐర్లాండ్ జట్టు ఎలాంటి మార్పులు లేకుండా బరిలోకి దిగుతోంది. టాస్ గెలిచిన అనంతరం కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ మాట్లాడుతూ, వాతావరణ పరిస్థితుల కారణంగానే బౌలింగ్ ఎంచుకున్నట్లు తెలిపాడు. "ఎప్పుడైనా వర్షం పడే సూచనలు ఉన్నాయి. దానిని సద్వినియోగం చేసుకోవాలనుకుంటున్నాం. తొలి మ్యాచ్ మాకు ఒక చేదు అనుభవం. కానీ జట్టులో అనుభవజ్ఞులైన ఆటగాళ్లు ఉన్నారు. ఈరోజు తెలివైన క్రికెట్ ఆడతాం" అని అయ్యర్ అన్నాడు. కొత్త ఆటగాళ్ల గురించి మాట్లాడుతూ, "సూర్యాన్ష్ షెడ్గే ఒక విధ్వంసకర బ్యాటర్. దేశవాళీ క్రికెట్, ఐపీఎల్‌లో బాగా రాణించాడు. ఇక ప్రిన్స్‌కు ఇది తొలి మ్యాచ్ కావడంతో అతనిపై ఒత్తిడి పెట్టాలనుకోవడం లేదు. అతను పరిస్థితులకు తగ్గట్టుగా రాణిస్తాడని నమ్మకం ఉంది" అని వివరించాడు.

మరోవైపు, ఐర్లాండ్ కెప్టెన్ లోర్కాన్ టకర్ మాట్లాడుతూ, తాము మొదట బ్యాటింగ్ చేయడమే మంచిదని భావిస్తున్నట్లు చెప్పాడు. "పిచ్‌ను త్వరగా అంచనా వేయాలనుకుంటున్నాం. గత మ్యాచ్‌లో మా బౌలర్లు అద్భుతంగా రాణించి భారత బ్యాటర్లను కట్టడి చేశారు. అదే స్ఫూర్తితో ఈ మ్యాచ్‌లో కూడా రాణిస్తాం" అని ధీమా వ్యక్తం చేశాడు. ఐర్లాండ్ ఆటగాడు హ్యారీ టెక్టర్ ఈ మ్యాచ్‌తో 100వ టీ20 ఆడుతుండటం విశేషం. కాగా, తొలి టీ20లో ఐర్లాండ్ 34 పరుగుల తేడాతో భారత్‌పై గెలిచింది.



# ఫిఫా వరల్డ్ కప్: గ్రూప్ దశ ముగిసింది.. అసలు సిసలు సమరం ఇప్పుడే!


**ఫిఫా వరల్డ్ కప్ 2026లో నాకౌట్ పోరుకు రంగం సిద్ధం**

**ప్రపంచకప్ చరిత్రలో 19 గోల్స్‌తో అత్యధిక గోల్స్ సాధించిన ఆటగాడిగా మెస్సీ రికార్డ్**

**ఆరు వేర్వేరు ప్రపంచకప్‌లలో గోల్స్ చేసిన తొలి ఆటగాడిగా క్రిస్టియానో రొనాల్డో ఘనత**

**సంచలనం సృష్టించి నాకౌట్ చేరిన కేప్ వర్దె.. నిరాశగా వెనుదిరిగిన ఉరుగ్వే, టర్కీ**

**గోల్డెన్ బూట్ రేసులో మెస్సీ, రొనాల్డో, ఎంబాపే, హాలాండ్ మధ్య తీవ్ర పోటీ**




ప్రపంచ ఫుట్‌బాల్ అభిమానులు ఎంతో ఆసక్తిగా వీక్షిస్తున్న ఫిఫా వరల్డ్ కప్ 2026లో గ్రూప్ దశ సమరం ముగిసింది. ఎన్నో మరపురాని క్షణాలు, రికార్డు బ్రేకింగ్ ప్రదర్శనలు, అనూహ్య ఫలితాలతో అభిమానులను అలరించిన ఈ మెగా టోర్నీ ఇప్పుడు అసలు సిసలు పోరుకు సిద్ధమైంది. రౌండ్ ఆఫ్ 32 నాకౌట్ దశకు రంగం సిద్ధమవడంతో ఉత్కంఠ తారస్థాయికి చేరింది. ఈ టోర్నీ ఆరంభం నుంచి అందరి దృష్టి దిగ్గజ ఆటగాళ్లైన లియోనెల్ మెస్సీ, క్రిస్టియానో రొనాల్డో, కిలియన్ ఎంబాపే, ఎర్లింగ్ హాలాండ్‌పైనే నిలిచింది. అభిమానుల అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ఈ స్టార్లు మైదానంలో మ్యాజిక్ చేశారు. ముఖ్యంగా, తమ కెరీర్‌లో చివరి ప్రపంచకప్ ఆడుతున్నారని భావిస్తున్న మెస్సీ (39), రొనాల్డో (41) అద్భుత ప్రదర్శనలతో చరిత్రను తిరగరాశారు. అర్జెంటీనా కెప్టెన్ లియోనెల్ మెస్సీ తన వరల్డ్ కప్ గోల్స్ సంఖ్యను 19కి పెంచుకుని, ఫిఫా ప్రపంచకప్ చరిత్రలోనే అత్యధిక గోల్స్ సాధించిన ఆటగాడిగా సరికొత్త రికార్డు సృష్టించాడు. మరోవైపు, పోర్చుగల్ స్టార్ క్రిస్టియానో రొనాల్డో ఆరు వేర్వేరు ప్రపంచకప్‌లలో గోల్స్ చేసిన తొలి ఆటగాడిగా నిలిచి తన ప్రత్యేకతను చాటుకున్నాడు. ఈ దిగ్గజాలకు పోటీగా యువతరం కూడా సత్తా చాటుతోంది. ఫ్రాన్స్ సంచలనం కిలియన్ ఎంబాపే తన ఖాతాలో మరో నాలుగు గోల్స్ వేసుకుని, మొత్తం 16 ప్రపంచకప్ గోల్స్‌తో రికార్డుల దిశగా దూసుకెళుతున్నాడు. తొలిసారి ప్రపంచకప్‌లో అడుగుపెట్టిన నార్వే స్టార్ ఎర్లింగ్ హాలాండ్, గ్రూప్ దశలోనే నాలుగు గోల్స్ సాధించి గోల్డెన్ బూట్ రేసులో తాను కూడా ఉన్నానని నిరూపించుకున్నాడు. దీంతో ఈ నలుగురి మధ్య గోల్డెన్ బూట్ కోసం జరిగే పోటీ టోర్నీకే ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ వరల్డ్ కప్‌లో కొన్ని జట్లు సంచలనాలు సృష్టిస్తే, మరికొన్ని తీవ్రంగా నిరాశపరిచాయి. అంచనాలు లేకుండా బరిలోకి దిగిన కేప్ వెర్డే జట్టు, అద్భుతమైన డిఫెన్స్, అసాధారణమైన పోరాట పటిమతో బలమైన ప్రత్యర్థులను సైతం వెనక్కి నెట్టి నాకౌట్ దశకు చేరింది. గోల్ కీపర్ వోజిన్హా అద్భుత సేవింగ్‌లతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. మరోవైపు, ఫెడెరికో వాల్వర్డే, డార్విన్ నూనెజ్ వంటి స్టార్ ఆటగాళ్లతో బరిలోకి దిగిన ఉరుగ్వే, వరుసగా రెండోసారి గ్రూప్ దశలోనే ఇంటిముఖం పట్టింది.

# ఆగని మెస్సీ గోల్స్ వేట.. ఫిఫా వరల్డ్ కప్ చరిత్రలో తొలి ఆటగాడిగా సరికొత్త రికార్డు!

**ఫిఫా వరల్డ్ కప్‌లో వరుసగా 7 మ్యాచ్‌లలో గోల్ చేసిన తొలి ఆటగాడిగా మెస్సీ**

**జోర్డాన్‌పై ఫ్రీకిక్‌తో గోల్ చేసి ఈ అరుదైన రికార్డును నెలకొల్పిన సాకర్ స్టార్**

ఫుట్‌బాల్ దిగ్గజం, అర్జెంటీనా కెప్టెన్ లియోనెల్ మెస్సీ తన అద్భుతమైన కెరీర్‌లో మరో చారిత్రక మైలురాయిని అందుకున్నాడు. ఫిఫా వరల్డ్ కప్ చరిత్రలో వరుసగా ఏడు మ్యాచ్‌లలో గోల్ చేసిన తొలి ఆటగాడిగా సరికొత్త రికార్డు సృష్టించాడు. ఆదివారం డల్లాస్ స్టేడియంలో జోర్డాన్‌తో జరిగిన ఫైనల్ గ్రూప్ మ్యాచ్‌లో ఈ అరుదైన ఘనతను సాధించాడు. ఈ మ్యాచ్‌లో మెస్సీకి మొదట తుది జట్టులో చోటు దక్కలేదు. అయితే, ఆట 60వ నిమిషంలో సబ్‌స్టిట్యూట్‌గా మైదానంలోకి అడుగుపెట్టాడు. ఆ తర్వాత ఆట 80వ నిమిషంలో లభించిన ఫ్రీకిక్‌ను అద్భుతంగా గోల్‌గా మలిచాడు. దీంతో అర్జెంటీనా విజయాన్ని ఖాయం చేయడమే కాకుండా తన రికార్డుల జాబితాను మరింత పెంచుకున్నాడు. ఈ గోల్‌తో ప్రపంచకప్ టోర్నమెంట్లలో మెస్సీ మొత్తం గోల్స్ సంఖ్య 19కి చేరింది. తద్వారా ఆల్-టైమ్ రికార్డును మరింత మెరుగుపరుచుకున్నాడు. అంతేగాక ప్రస్తుత గోల్డెన్ బూట్ రేసులో కైలియన్ ఎంబాపే, ఉస్మాన్ డెంబెలె, వినిసియస్ జూనియర్, ఎర్లింగ్ హాలాండ్ వంటి స్టార్ ఆటగాళ్ల కంటే రెండు గోల్స్ ఆధిక్యంలో ఉన్నాడు. మెస్సీ గోల్స్ పరంపర 2022 ఖతార్ వరల్డ్ కప్‌లోని రౌండ్ ఆఫ్ 16 మ్యాచ్‌తో ప్రారంభమైంది. ఆ తర్వాత నెదర్లాండ్స్‌తో జరిగిన క్వార్టర్ ఫైనల్, క్రొయేషియాతో సెమీఫైనల్‌లో పెనాల్టీల ద్వారా గోల్స్ చేశాడు. ఫ్రాన్స్‌తో జరిగిన ఫైనల్‌లోనూ పెనాల్టీతో పాటు అదనపు సమయంలో మరో గోల్ కొట్టాడు. ప్రస్తుత టోర్నీలో అల్జీరియాపై హ్యాట్రిక్, ఆస్ట్రియాపై డబుల్ గోల్స్‌తో ఈ పరంపరను కొనసాగించాడు. ఇది మెస్సీకి ఆరవ ఫిఫా వరల్డ్ కప్ (2006, 2010, 2014, 2018, 2022, 2026). ఆరు ప్రపంచకప్‌లలో పాల్గొన్న ఏకైక పురుష ఆటగాడిగా కూడా మెస్సీ రికార్డు సృష్టించాడు. ప్రస్తుతం నాకౌట్ రౌండ్లకు అర్జెంటీనా చేరుకోవడంతో మెస్సీ తన రికార్డులను మరింతగా పెంచుకునే అవకాశం ఉంది.



# రెండో టీ20: ప్రిన్స్ యాదవ్ మ్యాజిక్.. ఐర్లాండ్‌ను కట్టడి చేసిన భారత్



ఐర్లాండ్‌తో జరుగుతున్న రెండో టీ20 మ్యాచ్‌లో భారత అరంగేట్ర బౌలర్ ప్రిన్స్ యాదవ్ తన అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. కీలక సమయంలో మూడు వికెట్లు పడగొట్టి ఐర్లాండ్ పరుగుల వేగానికి కళ్లెం వేశాడు. అతనితో పాటు ఇతర బౌలర్లు కూడా రాణించడంతో, టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన ఐర్లాండ్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 154 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఈ మ్యాచ్ లో నెగ్గాలంటే టీమిండియా 155 పరుగులు చేయాల్సి ఉంది. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న భారత కెప్టెన్ నిర్ణయం సరైనదేనని బౌలర్లు నిరూపించారు. ఆరంభంలోనే అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా ఐర్లాండ్ ఓపెనర్లను పెవిలియన్‌కు పంపారు. కేవలం 21 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయి ఐర్లాండ్ కష్టాల్లో పడింది. ఈ దశలో క్రీజులోకి వచ్చిన హ్యారీ టెక్టర్ (53 పరుగులు) బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్‌తో జట్టును ఆదుకున్నాడు. మరోవైపు కెప్టెన్ లోర్కాన్ టకర్‌తో కలిసి ఇన్నింగ్స్ చక్కదిద్దే ప్రయత్నం చేశాడు. అయితే, ప్రమాదకరంగా మారుతున్న ఈ జోడీని ప్రిన్స్ యాదవ్ విడదీశాడు. టకర్‌ను (15) ఔట్ చేసి భారత్‌కు కీలక బ్రేక్ ఇచ్చాడు. ఆ తర్వాత బెంజమిన్ కాలిట్జ్‌తో (37) కలిసి టెక్టర్ మరో ముఖ్యమైన భాగస్వామ్యం నెలకొల్పాడు. వీరిద్దరూ నాలుగో వికెట్‌కు 65 పరుగులు జోడించడంతో ఐర్లాండ్ స్కోరు ఊపందుకుంది. అయితే, శివమ్ దూబే ఒకే ఓవర్లో కాలిట్జ్, గారెత్ డెలానీలను ఔట్ చేసి ఐర్లాండ్‌ను కోలుకోలేని దెబ్బతీశాడు. చివరి ఓవర్లలో ప్రిన్స్ యాదవ్ మళ్లీ విజృంభించాడు. హాఫ్ సెంచరీ పూర్తి చేసుకుని ప్రమాదకరంగా కనిపిస్తున్న హ్యారీ టెక్టర్‌తో పాటు లియామ్ మెకార్తీని ఔట్ చేసి ఐర్లాండ్‌ను భారీ స్కోరు చేయకుండా అడ్డుకున్నాడు. కెరీర్ లో తొలి అంతర్జాతీయ మ్యాచ్ ఆడుతున్న ప్రిన్స్ యాదవ్ 4 ఓవర్ల స్పెల్‌లో కేవలం 22 పరుగులు మాత్రమే ఇచ్చి 3 వికెట్లు పడగొట్టడం విశేషం. అర్ష్‌దీప్ సింగ్, శివమ్ దూబేలకు చెరో రెండు వికెట్లు దక్కాయి.

ప్రజావీక్షణం
దినపత్రిక

# వరద కాలువ నీటి కోసం మహాధర్నా

**కరీంనగర్ (ప్రజా వీక్షణం)**

కాంగ్రెస్ ప్రభుత్వం సకాలంలో వరద కాలువ ధ్వారా సాగు నీటిని విడుదల చేయకుంటే కేటీఆర్ నాయకత్వంలో.. రైతులందరితో కలసి కన్నెపల్లి వరకు పాద యాత్ర చేపట్టి మోటార్లను ఆన్ చేసి రైతులకు నీరందిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించిన మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల. వరద కాలువ ద్వారా సాగునీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆధ్వర్యంలో రైతులతో కలిసి మహాధర్నా నిర్వహించారు. నాగుల మల్యాల శివారులోని ఆచంపల్లి వరద కాలువ ఓటీ స్లూయిస్ వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలోవారు వంటావార్పు చేపట్టి ప్రభుత్వానికి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గంగుల మాట్లాడుతూ... గత పదేళ్లుగా కళకళలాడిన గొలుసుకట్టు చెరువులు కాంగ్రెస్ పాలనలో మళ్లీ ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. మేడిగడ్డ నుంచి సమయానికి సాగునీటిని విడుదల చేయకపోవడంతో కరీంనగర్ నియోజకవర్గంలోని చెరువులు, కుంటలు నీటిలేక వెలవెలబోతున్నాయని అన్నారు. మెడిగడ్డ నుండి ప్రస్తుతం కూడా వేలాది క్యూసెక్కుల నీరు సముద్రంలో కలుస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. గతంలో ఆంధ్ర పాలకులు తెలంగాణ నీటి వనరులను వినియోగించుకున్నారే తప్ప ఈ ప్రాంత రైతులకు సాగునీరు అందించాలనే ఆలోచన చేయలేదన్నారు.రైతుల కష్టాలను గుర్తించిన తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని పేర్కొన్నారు. రాష్ట్రానికి అవసరమైన నీరు, విద్యుత్‌తో పాటు రైతుబంధు వంటి పథకాల ద్వారా రైతులకు అండగా నిలిచారని తెలిపారు. కాళేశ్వరం మోటార్లు నడిపితే కేసీఆర్‌కు పేరు వస్తుందనే రాజకీయ కారణాలతో కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీటి విడుదలను నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. 2009లో తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత కొత్తపల్లి ప్రాంత పరిస్థితిని చూసి చలించిపోయానని, అనంతరం పెద్ద ఎత్తున నిధులు తీసుకొచ్చి రోడ్లు, చెరువులు, కుంటలను అభివృద్ధి చేశామని చెప్పారు. కొత్తపల్లి మండలంలోని ఏడు గ్రామాలకు సాగునీరు అందించేందుకు వరద కాలువ నుంచి నాగుల మల్యాల చెరువుకు నీరు చేరేలా తూము ఏర్పాటు చేయించినట్లు తెలిపారు. ఇందుకు అధికారులతో చర్చించి కేసీఆర్ వద్ద నుంచి నిధులు మంజూరు చేయించామని పేర్కొన్నారు.తూము ఏర్పాటుకు వారి భూములను ఇచ్చి సహకరించిన రైతులకు ప్రత్యేక ధన్యవాదములు తెలియచేసారు.వారం రోజుల్లోగా ప్రభుత్వం స్పందించి తూము ద్వారా నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేసిన గంగుల, లేకపోతే వరద కాలువలో భారీ మోటార్లు ఏర్పాటు చేసి రైతులకు నీరు అందిస్తామని హెచ్చరించారు. అప్పటికీ ప్రభుత్వం స్పందించకపోతే కేటీఆర్, హరీశ్ రావు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, రైతులతో కలిసి కన్నెపల్లి వరకు పాదయాత్ర నిర్వహించి మోటార్లు ఆన్ చేసి రైతులకు నీరందిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన సుమారు 1000 మంది వరకు రైతులతో పాటు.. ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ ప్రభుత్వానికి కాలం చెల్లినట్లే : ఎమ్మెల్యే జిఎంఆర్

## భానూరు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ భారీ ర్యాలీ

**పటాన్చెరు / (ప్రజా వీక్షణం)**

కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారం చేపట్టి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ.. ప్రజలకు ఇచ్చిన అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విమర్శించారు.ఆదివారం సాయంత్రం పటాన్చెరు మండలం భానూరు గ్రామంలో ఇటీవల బిఆర్ఎస్ పార్టీలో చేరిన గ్రామ పంచాయతీ వార్డ్ సభ్యులు ప్రవళిక నరేందర్ ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీకి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అరచితలో స్వర్గం చూపించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నిజస్వరూపాన్ని ప్రజలు గమనిస్తున్నారని.. అతి త్వరలో ప్రజలు గుణపాఠం చెప్పడం ఖాయమని అన్నారు. ప్రభుత్వం సహకరించక పోయిన నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళ్తున్నామని తెలిపారు. కార్యకర్తలను గుండెల్లో పెట్టుకొని చూసుకుని ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని.. ప్రతి కార్యకర్త పార్టీ పటిష్టతకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, శ్రీనివాస్, సాగర్, శివయ్య, నాగేష్, మధు, రవి, సత్తయ్య, మాణిక్యం, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఉచిత వైద్య శిబిరాల ఏర్పాటు అభినందనీయం

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్చెరు/ (ప్రజా వీక్షణం)**

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని కృషి డిఫెన్స్ కాలనీలో డిఫెన్స్ సివిలియన్ ఆఫీసర్స్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి .ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం పట్ల అభినందనలు తెలిపారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. హాజరైన మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కాలనీ అధ్యక్షులు అమరేందర్, బలవంత్, శ్రీరాములు, అసోసియేషన్ సభ్యులు.



# సీఎం రేవంత్ పర్యటన సందర్భంగా ఖమ్మం జిల్లాకు ఏమి చేస్తారో తెలపాలి

**ఖమ్మం బ్యూరో (ప్రజా వీక్షణం)జూన్ 28**




తెలుగు దేశం లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు: ఈ నెల 30 వ తారీఖున ఖమ్మం జిల్లా పర్యటనకు వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చే ముందు మా ఖమ్మం జిల్లాకు ఎన్ని పథకాలకు ఎన్ని నిధులు మంజూరు చేస్తారో చెప్పాలని తెలుగు దేశం పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం. మీ స్వంత జిల్లాకు కేటాయించినట్లుగానే మా ఖమ్మం జిల్లా లో కూడా నిధులు ఇస్తారా? మా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన ప్రాంత రైతాంగానికి వర ప్రదాయిని ఐన సీతారామ ప్రాజెక్టు ఎప్పటి లోగా పూర్తి చేస్తారు? అక్కడ అవసరం ఐన పంట కాలువలు ఎప్పుడూ తవ్వుతారు? మీ మంత్రులకు మేలు చేసే ఫ్యూచర్ సిటీ తో పాటు. ఆర్ఆర్ఆర్ రోడ్ కి అవసరమైన భూమిని ఇచ్చిన రైతులకు ఇచ్చినట్లుగానే గత పది సంవత్సరాలుగా మా ఖమ్మం జిల్లాలోని రైతుల నుండి ప్రభుత్వం సేకరించిన భూములకు కూడా ఇస్తారా? మీ హైదరాబాద్ లోని మూసీ సుందరీకరణకు నిధులు ఇస్తున్నట్లుగానే మా మున్నేరు నది కి కూడా ఇస్తారా? మా ఖమ్మం జిల్లాలోని రైతులనుండి సేకరించిన మొత్తం ధాన్యానికి సొమ్ములు మీరు హాజరయ్యే రైతు సదస్సు లో విడుదల చేస్తారా? మీ హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన హైడ్రా పోలీస్ స్టేషన్ పరిధిని మా ఖమ్మం జిల్లాకి కూడా పెంచి మా ఖమ్మం జిల్లాలో అన్యాక్రాంతం ఐన ప్రభుత్వ భూములను కాపాడుతారా? వీటన్నిటికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం.

# నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని కోరుతూ పాత్రికేయుల సమావేశం

**ఖమ్మం బ్యూరో (ప్రజా వీక్షణం) జూన్ 28**

ఆదివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేయనైనది.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, అర్బన్ జిల్లా అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు లు మాట్లాడుతూ ప్రజా పాలన గావిస్తూ .రైతు క్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న ప్రజా ప్రభుత్వ రథ సారథి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతు సోదరులు,కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.అదేవిధంగా జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లు అహర్నిశలు శ్రమిస్తున్నారని రైతు మేళా, రైతు ఆశీర్వాద సభలో రైతులకొరకు 150 పైగా స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నారని వ్యవసాయ,ఉద్యానవనం,పశుసంవర్ధక,మత్స్య, పాల ఉత్పత్తి, సేంద్రియ వ్యవసాయం,వ్యవసాయ యాంత్రీకరణ,ఆధునిక,సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తూ శాస్త్రవేత్తలను కూడా రైతులకు అందుబాటులోకి తెస్తున్నారని కావున రైతు సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని రైతు ఆశీర్వాద సభను జయప్రదం చేయాలని కోరారు.



# పోలియో చుక్కల కార్యక్రమం పాల్గొన్న చేతుల

**ఖమ్మం బ్యూరో (ప్రజా వీక్షణం) జూన్ 28**

ఆదివారం ఖమ్మం నగరం 14& 15 డివిజన్ కొత్తగూడెంలో బస్తీ దావకాన పోలియో చుక్కలు ఆదివారం వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నాగేశ్వర రావు, డాక్టర్ లక్ష్మీ , ఆశా వర్కర్లు కర్రీ సైదమ్మ ,ఉమా, సుజాత ఐదు సంవత్సరాలలోపు ఉన్న పిల్లలకి పోలియో చుక్కలు వేయించాలని కోరారు.



# పోలియో చుక్కల కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న రమాదేవి

**ఖమ్మం బ్యూరో (ప్రజా వీక్షణం) జూన్ 28**

రఘునాధపాలెం మండలం వేపకుంట్ల గ్రామంలో ఆదివారం పోలియో చుక్కలు ముఖ్య అతిథిగాపాల్గొన్నా గ్రామ సర్పంచ్ రమాదేవి పాల్గొని చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరిగింది సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్నటువంటి 0-5 పిల్లలకు పోలియో చుక్కలు ఏపించాలని సర్పంచ్ కోరారు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు ని పిల్లలకు ఇంటి తిరిగి చుక్కలు ఏపించాలని తల్లిదండ్రులు కు తెలియజేశారు వేపకుంట్ల గ్రామం సర్పంచ్ రమాదేవి, ఆశ కార్యకర్త లు ప్రమీల, రాణి, గ్రామపెద్దలురాజా, సందీప్, ప్రశాంత్, శ్రీకాంత్, తల్లిదండ్రులు యువకులు పాల్గొని పోలియో చుక్కలు నిర్వహించారు



Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com